తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


ఆగష్టు-2021
వెల: రూ.20




ప్రత్యేక సంచిక

హాస్యానందం YouTube లో
మీ SELFIE! STORIES
వివరాలు 6వ పేజీలో

- బాచి అవార్డు-2021 కార్టూన్ పోటీ ఫలితాలు
- సోమయాజులశివరామయ్య హైమవతి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్ఛమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

*Publisher& Editor-*
*Ramu.P*

*FullPillar* : Bnim
*Cartoon Feature Editor* : Bachi

**ఆగష్టు-2021**
**19వ సంవత్సరం ✦ 206 వ సంచిక**

**ముఖచిత్రం: సుభిక్ష**

*D.T.P:* P. Ramalakshmi, 9440304993
*Disigning:* Creative Concepts.

**సంవత్సర చందా- రూ.300/-(పోస్టల్ చార్జీలతో)**
**2 సంవత్సరాల చందా- రూ.500/-(పోస్టల్ చార్జీలతో)**
**జీవిత చందా- రూ.5000/-లు**

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku

## హాయ్...హాసానందంగా...


**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు హాస్యాభివందనాలు.**

మే,20న జరగాల్సిన తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సభ కరోనా కారణంగా వాయిదా పడి, గత నెల అంటే జులై,11 న హైదరాబాద్, రవీంద్రభారతి మినీ హాల్‌లో ఐ.ఎ.ఎస్.(రి) అధికారి **డా॥ కె.వి.రమణగారి** ఆశీస్సులతో, ఆయన సమక్షంలో ఈ మహోత్సవం వైభవంగా జరిగింది.

సహృదయంతో సభకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక డైరెక్టర్ **శ్రీమామిడి హరికృష్ణ**గారికి, ప్రముఖ రచయిత, నటులు, దర్శకులు **శ్రీ తనికెళ్ల భరణి**గారికి, ప్రముఖ రచయిత, దర్శకులు **శ్రీ జనార్ధన మహర్షి**గారికి, క్రోక్విల్ హాస్యప్రియ **శ్రీశంకు**గారికి, బాపురమణ అకాడమీ కార్యదర్శి **శ్రీ వి.సుబ్బరాజు** గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. పాల్గొన్న కార్టూనిస్టు మిత్రులందరికీ పేరు పేరున కృతజ్ఞతలు. ఈ సభని వెనకుండి నడిపించిన సత్కళా భారతి సత్యనారాయణ గారికి, హాస్యానందం ఫుల్ పిల్లర్ బ్నింగారికి, సభ కార్యక్రమాన్ని ఆహ్లాదంగా నిర్వహించిన శ్రీ బి.ఎస్.శర్మగారికి కృతజ్ఞతలు.

హాస్యానందం ప్రత్యేక సంచికల రూపకల్పనలో భాగంగా ఈ నెల ప్రముఖ కార్టూనిస్టు, సినీ దర్శకులు శ్రీ గాంధీగారి ప్రత్యేక సంచికగా ఈ సంచిక రూపొందించడం జరిగింది.

ఎప్పట్లానే ఈ ప్రత్యేక సంచికని
మీరు ఆదరిస్తారని ఆశిస్తూ...
అందరూ ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...



Ramu.P

నవ్వుకు కారణం ఆనందం!

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## మనోహర కథలు...


| | |
|---|---|
| ఎస్.ఎం.ఎస్ | -10 |
| సినిమా పిచ్చోడు | -19 |
| పెళ్ళిచూపులు | -30 |
| అప్పు | -33 |
| సారీ... మై డియర్! | -38 |
| అప్పు టు ది పవరాఫ్ అప్పు! | -40 |

'బాపు'జీ మార్గం... -7

దబ్బులిస్తామంటే కార్టూనిస్టులు పుట్టుకొచ్చేయరు! -గాంధీ 16


## సీరియల్స్


| | | |
|---|---|---|
| లక్కీఫెలో | జి.రవికిరణ్ | -12 |
| విచిత్ర విందు | పుట్టగుంట సరేష్ కుమార్ | -22 |
| ఇందు చందు-నవ్వులవిందు | కంద్లకుంట శరత్‌చంద్ర | -42 |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| 'పన్'చదార చిలుకలు | శంకరనారాయణ | -11 |
| ఫన్‌పంచ్ | గుండు సుదర్శన్ | -21 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -36 |
| మాటల్లేవ్... | | -34 |


2021 తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ మహోత్సవం 25

శ్రీమతి అన్నం భాగ్యవతి (బాచి) స్మారక కార్టూన్ల పోటీ ఫలితాలు 46

శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్ల పోటీ ఫలితాలు 48


## గాంధీ గారి గురించి...


| | | |
|---|---|---|
| బాపు గారి దగ్గర గాంధీ గారు 'ఒకే పేరు' లాగా కలిసిపోయారు! | -బ్నిం | -8 |
| గాంధీ కార్టూన్ ఫ్యాక్టరీ | -బాచి | -14 |
| గాంధీ చాప్లిన్ | -జె.కె.భారవి | -20 |
| కళా యోధుడు గాంధీ | -హర్షవర్ధన్ | -31 |
| గొప్ప కార్టూనిస్ట్... మంచి రైటర్. | -పుష్ప | -31 |
| గాంధీయిజం | -వర ముళ్లపూడి | -32 |
| భార్య అంటే హక్కుగా కాక... ప్రేమగా చూస్తారు. | -శ్రీమతి ప్రశాంతి | -37 |
| గాంధీ...మాకు ఆయనో తీపి బూంధీ! | -సూర్య ప్రకాష్ | -37 |
| అలవోకగా వేసినా, ఆషామాషీ కార్టూన్లు కావవి! | -లేపాక్షి | -45 |
| ఒక్క రోజులో 100 లోగోలు చేసారు! | -సత్య నరేష్ | -45 |
| చాలా గొప్ప విషయం | -పి.వి.రామ శర్మ | -44 |





కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం**
కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం!**
ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి
**1000 రూపాయలు& ప్రశంసాపత్రం**
**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.



ఈ నెల పురస్కార గ్రహీత - గాంధీ



## శ్రీ వాసం గంగాధర్
## స్మారక కార్టూన్ పోటీ

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ నాగ్రాజ్ గారు,
తమ తండ్రిగారు
**శ్రీవాసం గంగాధర్ గారి** స్మారకార్థం
ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.
ఇది పోటీగా కాక సోదర కార్టూనిస్టులను
ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
తాను గెలుచుకున్న 2021 తలిశెట్టి రామారావు అవార్డు
నగదు బహుమతిని పదిమందితో పంచుకోవడానికి
ఈ ప్రయత్నం!

**10 బహుమతులు ఒకొక్కటి**
**రూ. 1000/-లు చొప్పున**

**కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ: సెప్టెంబర్, 10, 2021**
ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను-**hasyanandampoteelu@gmail.com**

## మినీ హాస్య కథల పోటీ



హాస్యానందం సౌజన్యంతో
శ్రీ బాబు కొయిలాడ గారు తమ తండ్రి
**శ్రీ కొయిలాడ వెంకునాయుడు** గారి పేరిట
మినీ హాస్య కథల పోటీని నిర్వహిస్తున్నారు.
ఔత్సాహిక రచయితలు తమ రచనలను పంపించి,
ఈ పోటీని విజయవంతం చేయాల్సిందిగా మనవి.

అంశం : **ప్రవాసాంధ్రులు**

| | |
|---|---|
| మొదటి బహుమతి | రూ. 1500 |
| రెండవ బహుమతి | రూ. 800 |
| ప్రత్యేక బహుమతులు(పది) | రూ. 300 లు చొప్పున |

నిబంధనలు :
- ✦ వ్రాతప్రతి రెండు పేజీలకు మించరాదు.
- ✦ డి.టి.పి. అయితే ఒక పేజీ మాత్రమే పంపవలెను.
- ✦ ఒకరు ఒక కథని మాత్రమే పంపవలెను.
- ✦ సున్నితమైన హాస్యంతో, కొసమెరుపుకి ప్రాధాన్యం.
- ✦ విజేతల వివరాలు 'హాస్యానందం'లో ప్రచురించబడతాయి.
- ✦ కథ చివరి పేజీలో పేరు, హామీపత్రం, చిరునామా రాయాలి.

**కథలు మాకు చేరాల్సిన ఆఖరు తేది : ఆగస్టు 20, 2021**

కథలను ఈ మెయిల్‌కి పంపండి :
hasyanandampoteelu@gmail.com



## శ్రీ తోట జగన్నాథరావు, సరోజినీ స్మారక క్యాప్షన్‌లెస్ కార్టూన్లకు బహుమతి

ప్రముఖ కార్టూనిస్టు **శ్రీ టి.ఆర్.బాబుగారు** వారి
తల్లిదండ్రుల పేరిట ప్రతినెలా 3 క్యాప్షన్‌లెస్
కార్టూన్లకు, (ఒకో కార్టూన్‌కి 200 రూపాయలు
చొప్పన) బహుమతి ఇవ్వడానికి సరదా
పడుతున్నారు. మరింకెందుకు ఆలస్యం
మీ కార్టూన్లను ఈ కింది మెయిల్‌కి పంపండి.
quitefun.hasyanandam
@gmail.com
రెండు పేజీల్లో బహుమతి కార్టూన్లతో పాటు
మరికొన్ని కార్టూన్లు కూడా
**హాస్యానందంలో** ప్రచురిస్తాం!
శీర్షిక పేరు-
**మాటల్లేవ్! నవ్వులే!!**

## రీసౌండ్

✦ **ఆర్.శ్రీనివాస్, యు.కె.**

**జ**న్మకారుణ్యంని పట్టించుకోని జీవకారుణ్యం గురించి రాసిన 'హాయ్ సొనందంగా' ఆలోచింప జేసింది. నేడు కుక్కలకి ఇస్తున్న ప్రాధాన్యం 'సాటి మనుషులకు ఇవ్వటం లేదన్న మీ బాధ నేటి సమాజానికి అద్దం పట్టింది. అలాగే ఈ సంచికలో ఆలోచింపజేసే కొన్ని కార్టూన్లు అచ్చయ్యాయి. మాకు ఈ మధ్యకాలంలో బాగా నచ్చిన పత్రిక హాస్యానందం. ఎలాంటి అభ్యంతరకర హాస్యం లేకుండా వెలువరు స్తున్న మీకు అభినందనలు.

✦ **సిహెచ్.చంద్రశేఖర్, చెన్నై**

**జు**లై హాస్యానందం చాలా బాగుంది. గుండు సుదర్శన్‌గారి పంచ్ సమాధానాలు చాలా బావున్నాయి. 'శంకర నారాయణగారి-'పన్'చదార చిలుకలు' కరకర లాడుతూ కిచకిచ నవ్వించాయి. అలాగే పొట్టలో బిడ్డ ఆలోచనలు 'అమ్మతోడు'లో మాకు తెలియజేసాయి.

✦ **వి.అరుణ కుమారి, వరంగల్**

**హా**స్యానందం మాకు మంచి నేస్తం అయిపోయిందండి! మా ఇంటిల్లీపాది ప్రతి పేజీని ఆస్వాదిస్తూ ఆనందిస్తున్నాం! కథలు చాలా బావుంటున్నాయి. ఈ సంచికలో ప్రచురించిన 'నారికెళి' కథ చాలా బాగుంది. హాస్యం అంటే ఇలా ఉండాలి అనిపించింది. ఇక ఈ సంచికలోనే ప్రచురింపబడిన 'శకునాల శంకర్రావు' కథ బాగుంది.



✦ **కె.భావనారాయణ, కందుకూరు**

**హా**స్యానందం జులై సంచిక చాలా బాగుంది. శంకరనారాయణ-'పన్'చదార చిలుకుల, గుండు సుదర్శన్‌గారి- ఫన్‌పంచ్, గంగాధర్‌గారి-తర్కరావు కథలు...శీర్షికలు వెరైటీగా ఉండి, ఆహ్లాదపరుస్తు న్నాయి. ఈ సంచికలో ప్రారంభించిన 'మాటల్లేవ్!' క్యాప్షన్‌లెస్ కార్టూన్ల పేజీ బాగుంది. ముఖ్యంగా శీర్షిక పేరే సగం నవ్వించేసింది. పత్రికలో ప్రచురితమౌతున్న కథలు, కార్టూన్లు మంచి హాస్యాన్ని అందిస్తూ, మాకు నవ్విస్తూ, హాస్యానందం పేరుని జస్టిఫై చేస్తున్నాయి. మీకు అభినందనలు.

✦ **మొగులూరి హిమబిందు,బెంగళూరు**

**తె**లుగులో వెలుబడుతున్న ఏకైక హాస్య పత్రిక మాత్రమే కాదు... మేము అభిమానించే ఏకైక పత్రిక కూడా హాస్యానందమే! ఎప్పటికప్పుడూ ఫ్రెష్‌గా అనిపించి, చదివింపజేస్తున్నందుకు మీకు మా హృదయ పూర్వక అభినందనలు.

✦ **ఎమ్.కృష్ణకుమార్, హైదరాబాద్**

**జు**లై హాస్యానందంలో చెప్పినట్లు... 'కుక్కలపై ప్రేమ' ఈ మధ్య మరీ మితిమీరి పోతున్నాయి. కొంతమంది చేసే పనులు పైత్యానికి పరాకాష్ఠగా మారి, వారి వేలంవెర్రి తనానికి నిదర్శనంగా ఉంటుందనేది నా ప్రగాఢ నమ్మకం!


**కార్టూనిస్ట్ మిత్రులకి హాస్యానందం YouTube లో మీ స్వపరిచయ వీడియోలకు ఆహ్వానం**

**హాస్యానందం SELFiE STORiES**

**YouTube Channel**

హాస్యానందం మన కార్టూనిస్టుల్ని ఉన్నత శిఖరాలపై చూపాలన్న ఆకాంక్షతో ఎప్పటికప్పుడూ కొత్త కొత్త వేదికల్ని ఏర్పాటు చేస్తోంది. ఇప్పుడు యూట్యూబ్‌లో మన కార్టూనిస్టుల స్వగతాలు ప్రపంచ ప్రజలకు చెప్పాలనేదే ఈ కొత్త ప్రయోగం! మీరు చేయాల్సిందల్లా మొబైల్ / కెమెరా ముందు... మీ పేరు, కార్టూన్ కలం పేరు, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన ఊరు, చదువు, ప్రస్తుతం ఉంటున్న ఊరు, వృత్తి వివరాలు తెలియచేస్తూ... ఆర్టిస్ట్ / కార్టూనిస్ట్ గా రాణించడానికి మిమ్మల్ని ప్రభావితం చేసిన అంశాలు / సంఘటనలు, అలాగే మీరు స్ఫూర్తి పొందిన, మీ అభిమాన కార్టూనిస్ట్‌లు, వారి బొమ్మల్లో మీకు నచ్చే అంశాలు, వారితో మీ అనుభవాలు ప్రస్తావిస్తూ దానికి సంబంధించిన ఫోటోలు / వీడియోలు కూడా చూపవచ్చు. అలాగే కార్టూనిస్టుగా ఇప్పటివరకూ మీరు పొందిన అవార్డులు, రివార్డులూ, సన్మానాలూ, వివరిస్తూ... మీకు మంచి గుర్తింపు తెచ్చిన... మీకు నచ్చిన 10 - 15 కార్టూన్లు కూడా విడిగా స్కాన్ చేసి పంపవచ్చు.

**ఈ వీడియోలు hasyanandam.com-website లో కూడా share చేయబడతాయి. మరెందుకాలస్యం!**

**మీ ప్రతిభ పదిమందితో పంచుకోండి - మరింతమంది అభిమానాన్ని ఎంచుకోండి.**

**గమనిక: వీడియోలు, మొబైల్ / కెమెరాలో అడ్డంగా 1280X720 (16:9) సెట్టింగ్స్‌తో మంచి క్వాలిటీ గల MP4 ఫార్మేట్ లో వుండాలి.**

**వీడియోలు పంపాల్సిన email: hasyanandam.web@gmail.com**

# 'బాపు'జీ మార్గం...

**గాం**ధీగారు పుట్టింది– అనంతపూర్ జిల్లాలో బందారు చెట్లపల్లి అనే ఓ చిన్న పల్లెటూరు.

ఇష్టపడి కాకుండా కష్టపడి డిగ్రీ కంప్లీట్ చేసి జీతంలో ఏదైనా సాధించాలనే పట్టుదలతో హైదరాబాద్ చేరుకున్నారు.

మయూరి, చిత్రభూమి పత్రికలలో లే–అవుట్ ఆర్టిస్ట్ తన కెరీర్ ప్రారంభించారు.

బాపుగారంటే విపరీతమైన ఇష్టం. అప్పుడు హైదరాబాద్‌లో పెళ్లిపుస్తకం సినిమా షూటింగ్ జరుగుతోంది. వెళ్లి చూడాలనుకున్నారు. షూటింగ్ కాదు. బాపూగారిని. కానీ కుదరలేదు.

కొన్నాళ్ళకి లే–అవుట్ ఆర్టిస్ట్ జాబ్ బోర్ కొట్టింది. ఇంటికి వెళ్ళిపోయి బొమ్మలు బాగా ప్రాక్టీస్ చేసి వచ్చి ఏదైనా పత్రికలో illustrator గా జాయిన్ అవాలనుకున్నారు. కానీ అదీ కుదరలేదు.

ఇలా వుండగా తనకి సినిమా డైరెక్టర్ కావాలనే కోరిక కలిగి, ఎవరి దగ్గరైనా అసిస్టెంట్‌గా పెట్టించమని చిత్రభూమి రిపోర్టర్ రాంబాబు గారితో చెబితే ఆయన సరే అని 'సరసాల సోగ్గాడు' అనే సినిమాకు జాయిన్ చేయించారు.

ఆ తర్వాత బ్నిం గారి పరిచయం అయ్యారు. దాంతో బాపుగారి దగ్గర మిస్టర్ పెళ్ళాం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా జాయిన్ అవడం. ఆ తర్వాత పెళ్లి కొడుకు, రాంబంటు, ఈ టీవీ భాగవతంకు పని చేయడం జరిగింది.


డైరెక్టర్‌గా అవకాశం రావడంతో 'సారీ నాకు పెళ్లైంది' అనే సినిమాకు దర్శకత్వం వహించారు. అది హిట్ అయింది. ఆ తర్వాత తీసిన ప్లీజ్ నాకు పెళ్లైంది, ఏం బాబు లడ్డూ కావాలా, ఆశ దోశ అప్పడం సినిమాలకు దర్శకత్వం చేశారు. అవి ఆశించిన విజయం సాధించలేదు. దాంతో కథా రచయితగా మారి సినిమాలకు స్టోరీస్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.


అన్ని పత్రికలలో కార్టూన్లు విరివిగా వేసిన గాంధీగారు కార్టూన్లు వేసింది మాత్రం జ్యోతి మాస పత్రికలో. తర్వాత ఉదయం పత్రికలో చాలా కార్టూన్లు వచ్చాయి.

ఆంధ్రభూమిలో 'అప్పు'ల మీద వచ్చిన కార్టూన్లు గాంధీగారికి కార్టూనిస్టుగా గుర్తింపు తెచ్చాయి. వందల సంఖ్యలో వచ్చిన అప్పుల కార్టూన్లు గాంధీగారిని 'అప్పు'ల స్పెషలిస్ట్‌గా ఒక బ్రాండ్‌ని క్రియేట్ చేసింది. తరువాత సినిమాల మీద కూడా చాలా కార్టూన్లు వేశారు. హాస్యానందంలో 'చిత్రహాసం' పేరుతో ఒక శీర్షిక కూడా నిర్వహించారు గాంధీగారు.

ఈ మధ్యనే రెండు చిన్న సినిమాలకు కథలు ఇచ్చారు. అవి షూటింగ్ దశలో వున్నాయి.

ముందు ముందు స్టార్ హీరోలకైనా కథలు ఇచ్చే స్థాయికి ఎదగాలని చూస్తున్నారు. ఆయన కోరిక నెరవేరాలని ఆశిద్దాం!








# బాపు గారి దగ్గర గాంధీ గారు 'ఒకే పేరు' లాగా కలిసిపోయారు!



బ్నిం

**గాం**ధీ గారు నేను వ్యతిరేకించే చాలా గొప్ప లక్షణాలు గల ఫ్రెండ్. గాంధీ గారిని నాకు మరో మిత్రుడు జి.ఎల్. ఎన్.రెడ్డి పరిచయం చేశారు.

ఈయన చాలా రిజర్వుడుగా నటించేవాడు. కొన్నాళ్ళకి నా రూమ్మేట్ కూడా అయ్యారు.

నేను ముందు రూమ్‌లో చిన్న గదిలో... ఆయన విశాలమైన మధ్య గదిలో ఉండే వాళ్ళం.

గాంధీగారు నోరు విప్పితే... జోకులు రాలేవి. కొన్ని మగాళ్లు నవ్వుకునేవి... కొన్ని ఆడాళ్ళు కూడా చాటుగా నవ్వుకునేవి... చాలా కొన్ని అందరూ కలిసి హాయిగా నవ్వుకోవచ్చు అనేవి ఉండేవి.

ఆయన ఆశ...ధ్యాస...లక్ష్యం... గమ్యం... సినిమా డైరెక్టర్ అవ్వడం! దానికి నా దగ్గర నుంచి రూటు పడుతుందేమోనని మారువేషం వేసుకొని వామనుడుగా వచ్చాడు... అని నాకు త్వరగానే తెలిసింది.

నేను బి.వి.ఎస్.రామారావు గారి పనిలో ఉంటే.. ఈయనకి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చాకిరీ ఛాన్స్ దొరికేది. మేమిద్దరం 'ఆయన చెప్పినట్లు ఒదగడంలో' పోటా పోటీ పడగా... ఈయన ముందంజలోనే ఉండేవాడు.

గాంధీగారిలో మొదటి నుంచి శాంతి ప్రియత్వం... ప్రశాంతియుత జీవనాకాంక్ష... వినయ నటనం అన్నీ మోతాదుకు సరిపడా ఉండేవి.

ఆయనగారికి షాట్ డివిజన్ మీద ఉన్న శ్రద్ధ... కథా కథనం డైలాగులు మీద చూపెట్టక పోవడం నాకు చాలా బాధ... ఎక్కువ సార్లు ఆశ్చర్యం కలిగేది.

ఇద్దరం కలిసి టీవీ చూస్తూ ఉన్నప్పుడు ఒక డైలాగ్ నాకు కరెక్ట్‌గా క్యాచ్ కాక... 'వాడు ఏమన్నాడు' అని అడిగితే... నో ఆన్సర్?!!

'వైడ్ షాటా... టాప్ యాంగిలా... పేన్ చేశాడా... ట్రాలీ వేశాడా' అనేది మాత్రం ఆయన పాయింట్ ఆఫ్ వ్యూ. నాది రైటర్ బుద్ధి. మా ఇద్దరి ఫీల్డ్‌లూ ఒకటే అయినా... నేను నా కష్టమర్లతో డిస్కస్ చేస్తూ... రకరకాల డీలింగులు చేస్తూ హడావిడిగా ఉన్నా తను మాత్రం కలిగించుకునేవాడు కాదు.

'ఫలానా విజయలక్ష్మి గారు సీరియల్ తీస్తోంది. పని ఇస్తుంది... డబ్బులు కూడా ఇస్తుంది...' రమ్మనమని... చెప్పేవాడిని.

బీవీఎస్‌గారు కారులో వెళ్తూ మమ్మల్ని పరిగెత్తుకు వచ్చి ఎక్కమంటారు.. వచ్చి ఎక్కేయండి అనే వాడిని... సరదాగా ఎందరినో పరిచయం చేస్తే... వాళ్లు– మీ కన్నా మీ గాంధీ గారు నెమ్మదస్తుడు నమ్మకస్తుడు... అని తనని మెచ్చుకుంటుంటే సంతోషించేవాడిని.

అంతలో నాకు 'రాగ్సన్ గ్యాస్' అనే ప్రైవేటు గ్యాస్ ఉత్పత్తి సంస్థ... కేబుల్ టీవీ కోసం కొన్ని యాడ్ ఫిల్ములు చేసిపెట్టమని ప్రాజెక్ట్ వచ్చింది. దానికి 7,8 జోకులు లాంటి కాన్సెప్ట్ రాసి... గాంధీగారిని తొలిసారి డైరెక్టర్ని చేసే ఛాన్స్ నాకు వచ్చింది.

దానికి 'వర ముళ్ళపూడి' అసిస్టెంట్ డైరెక్టర్‌గా నటించారు.

మీర్‌గారు కెమెరామ్యాన్. ప్రతి జోక్ (అదే... యాడ్) షాట్ డివిజన్ చేసి స్టోరీ బోర్డు వేసుకుని పేపర్లు రెడీ చేసుకున్నారు గాంధీగారు.

అప్పటికే టాప్ టెక్నీషియన్ అయిన మీర్ గారు ఆ పేపర్లు చూసి ఎంతో థ్రిల్ అయిపోయారు.

అప్పుడు వర ముళ్ళపూడి గారితో అయిన పరిచయం గాంధీ గారికి ఇప్పటికీ శాఖోపశాఖలుగా పెరుగుతూనే ఉంది.

బాపుగారి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా




గాంధీ గారు చాలా అంతర్ముఖుడు.

లోలోపలే పెరుగుతున్న విశ్వరూపుడు... అలా పెరుగుతున్న దాఖలాలు కనపడకుండా నిదానంగా... నిశ్శబ్దంగా ఉండేవాడు... తన అసలు పేరు కూడా మనోహర్ అని నాకు చాలా రోజులు తెలియకుండా ప్రచ్ఛన్నంగా ఉండేవాడు.

**అతని గత చరిత్ర...** అనగా లేపాక్షి అనే అన్నగారు తనకి ఉన్నాడని... జ్యోతి (మాస పత్రిక)తో తనకి సంబంధం ఉందని... తర్వాత తర్వాత కొంచెం కొంచెం ఆరాతీస్తే బైట పడింది.

చేరడానికి ఓ అప్లికేషన్ లాంటి లెటర్ డిక్టేట్ చేసి... రాయించి పోస్ట్ చేయించాను. బాపుగారు ఈయనకి పోస్టింగ్ ఇచ్చారు.

బాపుగారి కోటలో పాగా... వరగారి 'మ్యూజియం బ్యాగు'లో చోటు.. సంపాదించాక గాంధీగారు పెద్ద వాడవడం ప్రారంభించారు. ఆ తర్వాత అంతకు ముందు కూడా... జంధ్యాలగారు, వంశీగారు ఇలా గొప్ప వాళ్ళతో పని చేశాడు. ఎవరి ప్రభావం తన మీద పడకుండా స్వతంత్ర భావాలు పెంచుకున్నాడు.

బాపుగారి దగ్గర ఈయన చేరాక– ఒక వ్యక్తి ఆయన దగ్గరికి వెళ్లి... 'నేను ఫలానా బ్నింగారి ఫ్రెండ్ని... మీ దగ్గర అసిస్టెంట్‌గా చేద్దామని వచ్చాను.' అన్నాడట.

బాపూగారు తర్వాత నాకు ఫోన్ చేసి... 'అయ్యా మీరు ఎవర్నో పంపారు. కానీ నాకు గాంధీగారు చాలు... నెహ్రూలు, నేతాజీలు వద్దు...అని మంద లించారు. ఆ వెళ్ళిన నేతాజీ ఎవరో నాకు చాలా కాలం తెలియలేదు. బాపు గారి దగ్గర గాంధీగారు... 'ఒకే పేరు' లాగా కలిసిపోయారు.

ఒకసారి బాపుగారికి నా ముందే సలహా కూడా ఇచ్చేరు.

అదేమంటే...బాపుగారి తను వేసిన పాత బొమ్మలు 7,8 అట్టపెట్టెలలో ఉన్నవి (1960–1980 లవి) చింపేసి.. చంపేస్తూ... ఇవి బాగా లేవండి... మీకు కావలసినవి దాచుకుని అక్కర్లేని చెత్త పడేయండి చెదలు పట్టి పడతాయ్ జాగ్రత్త... అని నాకు ఇవ్వ బోయారు...

పక్కనే ఉన్న గాంధీ గారు– "ఎందుకండి మన ఆఫీస్‌లో కలరా ఉండలు వేసి ఆ రేక్‌ల్లో పెట్టేద్దాం." అని గొప్ప సలహా ఇవ్వబోయారు.


"అదేంటయ్యా స్వామి! బాపుగారు బొమ్మలు నాకు ఇస్తానంటే కలరాఉండలు... అని అడ్డు వేస్తారు." అన్నాను బిక్క మొహంతో.


ఆ తర్వాత బొమ్మల్ని నేను ఇంటికి తెచ్చు కున్నాక... గాంధీగారి ప్రస్తావన ఎప్పుడైనా వచ్చిన ప్పుడు.. మీ 'కలరాఉండల ఫ్రెండ్' అని జోక్ చేసే వారు బాపుగారు.


గాంధీగారు, ఇప్పటికీ నేను (ఎప్పటికీ) ఆచరించని గొప్ప లక్షణాలు గల ఫ్రెండే.

ఇంకో గొప్ప విషయం ఏంటంటే... గాంధీ గారి కన్నా వారి శ్రీమతి ప్రశాంతి గారికి... అమ్మాయి ప్రణీతకి నేనంటే ఎక్కువ ఇష్టం!

# మనోహరం



మనోహర కథలు

# ఎస్.ఎం.ఎస్

గాంధీ

శైలజ, మహేష్‌లకు కొత్తగా పెళ్ళయింది. ఇద్దరూ వేరే వేరే ఆఫీసుల్లో పని చేస్తున్నారు. అందుచేత ఎప్పుడు వీలు దొరికినా తమ మొబైల్స్ నుండి సరదాగానో, రొమాంటిక్‌గానో ఎస్ఎంఎస్‌లు ఇచ్చి పుచ్చుకోవ డాలు చేస్తుంటారు.

ఓరోజు శైలజ ఆఫీసులో ఉండగా వర్షం మొదలైంది.

తన సీటు విండో పక్కన ఉండడంతో పడుతున్న వర్షాన్ని ఎంజాయ్ చేస్తోంది. నిజం చెప్పా లంటే ఆ వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంది.


ఈ సందర్భంగా తన భర్త మహేష్‌కు సరదాగా ఓ మెసేజ్ ఇవ్వాలనిపించి 'నాకు ఇప్పుడు నీ కౌగిలిలో ఒదిగిపోవాలని వుంది' అని టైప్ చేసి ఎస్ఎంఎస్ పంపిం చింది. దానికి ప్రతిగా తన భర్త ఎలాంటి మెసేజ్ ఇస్తాడో అని ఎదురు చూసింది. కాని అక్కడ్నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు. బిజీగా ఉండి ఇవ్వలేక పోయాడేమోనని సరిపెట్టుకుంది.

✦ ✦ ✦

మహేష్ ఆఫీసునుంచి ఇంటి కొచ్చాక కాఫీ ఇస్తూ– "ఈరోజు ఆఫీసులో చాలా బిజీగా ఉన్నావా?" అని గోముగా అడిగింది శైలజ.

"లేదే ఏం?" అన్నాడు కాఫీ అందుకుంటూ.

"మరైతే నేనిచ్చిన ఎస్ఎంఎస్ చూసుకో లేదా?" అంది శైలజ అతని పక్కన కూర్చుంటూ.



"నువ్వెప్పుడిచ్చావ్?" అని పక్కనున్న మొబైల్ తీసుకుని చూసి "చూడు....ఇందులో లేదు!" అన్నాడు.

"నువ్వు డిలీట్ చేసావేమో?"

"నేనేం డిలీట్ చేయలేదు గానీ పొరపాటుగా అది ఎవరికో పంపించి వుంటావు. ఇంతకీ ఏమని ఎస్ఎంఎస్ పంపించావు?" అడిగాడు మహేష్ మంచం మీద రిలాక్స్ అవుతూ.

వెంటనే తన మొబైల్ చెక్ చేసుకుంది.

తను చేసిన పొరపాటు ఏమిటో శైలజకు ఇప్పుడు అర్థమైంది. తన భర్తకు బదులుగా తన కొలీగ్ మోహన్‌కు పొరపాటుగా ఎస్ఎంఎస్ చేసింది. పైపెచ్చు ఈ రోజు మోహన్ ఆఫీసుకు రాలేదు. ఆయన ఈ ఎస్ఎంఎస్‌ను ఏ విధంగా అర్థం చేసుకుని ఉంటాడోనని సిగ్గుతో ఉక్కిరిబిక్కిరైంది శైలజ.

✦ ✦ ✦

ఇంట్లో మోహన్ మొబైల్ రింగయింది.

దాన్ని అతని భార్య శారద తీసుకుని చూసింది. ఇందాక సాయంత్రం తన భర్తకు ఎస్ఎంఎస్ ఏ మొబైల్‌నుండి వచ్చిందో అదే నెంబర్ నుండి ఇప్పుడు మళ్లీ కాల్ రావడంతో ఆమె గుండె రగిలిపోయింది. బాగా తిట్టాలనే ఉద్దేశ్యంతో "హలో" అంది శారద.

కానీ అట్నుంచి మగ గొంతు వినిపించడంతో తనకి తాను సర్ది చెప్పుకుంది.

"హలో...మోహన్‌గారు ఉన్నారాండీ?" అడిగాడు మహేష్.

"లేరండి! ఇంట్లో మొబైల్ పెట్టి బయటికెళ్ళారు." శాంతంగా చెప్పింది శారద.

"ఏమీలేదండీ. ఇందాక సాయంత్రం మా ఆవిడ నాకు ఓ మెసేజ్ ఎస్ఎంఎస్ చేయబోయి పొరపాటుగా అది మీ ఆయన నెంబర్‌కు పంపించింది. అది చెబుదామని ఫోన్ చేసాను." అన్నాడు మోహన్.

"చంపారు పొండి! ఆ మెసేజ్‌తో నాకూ మా ఆయనకూ పెద్ద గొడ వైంది. దాంతో ఆయనకు కోపమొచ్చి బయటికెళ్ళి పోయారు." అని ఫోన్ కట్ చేసింది శారద.


అనవసరంగా తన భర్తను అను మానించి గొడవ పెట్టుకున్నం దుకు గిల్టీగా ఫీలైంది.

తన భర్త ఇంటికి రాగానే 'సారీ' చెప్పాలని మోహన్ రాక కోసం ఎదురు చూస్తూ కూర్చుంది శారద.



# 'పన్'చదార చిలుకలు


'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ




బి.పి. అంటే భార్యాపిల్లలు
అంటాడు భర్త.
బి.పి. అంటే భర్త పిల్లలు
అంటుంది భార్య




ఒకప్పుడు చదువులు అంతా ఇంకులు
ఇప్పుడేమో 'లింకులు'




నవ్వించేది ఏదయినా 'ఫన్'క్షనే



దుర్మార్గం కన్నా దూరమార్గం మిన్న




ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ అంతా
'సిస్టమ్'మేటిక్




పెద్దలకు భోగభాగ్యాలు....
పిల్లలకు 'బ్యాగు భాగ్యాలు'




వంటరాని మొగుడు వంటరివాడే




'స్వీట్' హోంకు 'సుగర్' రాదేం?




కూరగాయలు తరిగేటప్పుడు
'చాకు'చక్యం అవసరం



కలవరించిన వాడినే
'కల' వరిస్తుంది.




చాడీలు చెప్పేవాళ్ళు 'చాడి'స్టులు!




నా + ఓటు... నా+ ఓటు
'సంధి' చేస్తే నోటు

*Cartoons: Ramseshu*

సీరియల్




> **ఇంతకు ముందు...** మహేష్, కిషోర్ ఇద్దరు స్నేహితులు. ఒకే ఆఫీసు, ఒకే ఇల్లు. కానీ ఇద్దరి మనస్తత్వాలు వేరు వేరు. మహేష్ చాలా స్పీడు. కిషోర్ నెమ్మదస్తుడు, భయస్తుడు కూడా! ఆఫీసులో బాసు పి.ఎ. అంటే ఇష్టం కానీ చెప్ప లేదు. కలల్లో ఆమెతో విహరిస్తుండం, కబుర్లు చెప్పడం లాంటివి చేస్తుంటాడు. మహేష్ అలా కాదు. రోజుకో అమ్మాయితో షికార్లు, కాలక్షేపలు చేస్తుంటాడు. **తర్వాత...**

**"సార్! పిలిచారంట." అడిగాడు కిషోర్.**

**"ఏమయ్యా ఇది ఆఫీసు అనుకుంటున్నారా బృందావనం గార్డెన్స్ అనుకుంటున్నారా? ఎవడికి వాడు ప్రేమయుద్ధాలు చేసుకుంటున్నారు. నన్ను చూసి నేర్చుకోండయ్యా. ఆఫీసుకి దూరంగా సాగర్‌కి వెళ్ళి మరీ ఎంజాయ్ చేసి వస్తా. ఖర్చయినా తప్పదు కదా!" అన్నాడు ప్రసాద్.**

**"ఇప్పుడేం జరిగింది?" అడిగాడు కిషోర్.**

**"నువ్వు స్వాతి లవ్ అంట. స్వాతిని చూసి ఆ చతుర్వేదికి లవ్ అట. వాడి చెల్లి కోమలితో మహేష్‌గాడు లవ్ అట. ఇద్దరూ లీవ్ పెట్టి ఊరెళ్ళిపోయారు. పదిరోజుల తర్వాత వస్తారంట. మన ప్రాజెక్ట్ సంగతేంటి?" సీరియస్‌గా అడిగాడు ప్రసాద్.**

"అవునా! నేను ఫోన్ చేసి మాట్లాడతాలే సార్." అన్నాడు కిషోర్.

కిషోర్ ఫోన్ చేసినా చతుర్వేది ఫోన్ కలవ లేదు. ఇంతలో ఇద్దరు బలంగా వున్న మనుషులు వచ్చారు.

"ఎవర్రా వీళ్ళు పోలీసుల్లా ఉన్నారు." అడిగాడు కిషోర్.

"లా ఏంటి? వాళ్ళే." అన్నాడు మహేష్.

వాళ్ళు ప్రసాద్ రూమ్‌లోకి వెళ్ళారు. కాసేపటికి హెచ్ ఆర్ కూడా ఆ రూమ్‌లోకే వెళ్లాడు. పది నిముషాల తర్వాత బయటికి వచ్చారు. ప్రసాద్, హెచ్‌ఆర్‌లు టెన్షన్‌గా ఉన్నారు. కిషోర్‌ని చూపించారు.

"నువ్వేనా కిషోర్ అంటే?" అడిగారు వాళ్ళు.

"ఎస్..." ఏంటన్నట్లు చూసాడు కిషోర్.

"ఈ లాగిన్ నీదేనా?" ఓ కాగితం చూపించారు వాళ్ళు. అది డెన్మార్క్ ప్రాజెక్ట్ క్లయింట్ సర్వర్‌కి సంబంధించిన లాగిన్.

"అవును!... అయితే?" అంటూ చూసాడు కిషోర్.

"మీరు మాతో రండి." అన్నారు.

"ఎందుకు?" అడిగింది స్వాతి.

"అవును ఎందుకు?" అడిగాడు మహేష్.

"ఆయనకు తెలుసు. మీరు మూసుకోండి." అని కోపంగా చూసారు వాళ్ళు.

"నువ్వు పద." కిషోర్‌ని లాక్కు పోయారు.

స్వాతి, మహేష్ ప్రసాద్ దగ్గరకు వచ్చారు.

"ఏంటి సార్ ఇది?" కంగారుగా అడిగాడు.

"మన కిషోర్ టెర్రరిస్టులతో కాన్వర్సేషన్ చేసాడట. వాళ్ళకు ఏజెంటుగా చేస్తున్నాడంట. ఏదేదో చెబుతున్నారు. మాకు ఏమీ అర్థం కావడంలేదు." అన్నాడు ప్రసాద్.

✦ ✦ ✦

స్వాతి, మహేష్ టాస్క్‌ఫోర్స్ స్టేషన్‌కి వచ్చారు. రాజేష్‌ని కలిసారు.

"సార్!... కిషోర్...." అంటూ మొదలెట్టింది స్వాతి.

"చూడండి. మీరు కూడా రేపు ఎంక్వయిరీకి రావాలి. మొత్తం మీ ప్రాజెక్ట్‌లో ఎవరున్నారో వారంతా రావాలి. మీరెంత చెప్పినా కిషోర్‌ను వదిలిపెట్టేది లేదు." అన్నాడు రాజేష్.

"కిషోర్‌ని వదిలిపెట్టమని మేం అడగటం లేదు సార్! అసలేం జరిగింది చెప్పండి." అడిగింది.

“హైదరాబాద్‌లో టెర్రరిస్టు కమ్యూనికేషన్స్ మీ ఆఫీసు ద్వారా జరిగాయి. అది కూడా మీరు వాడుతున్న డెన్మార్క్ సర్వర్ ద్వారా అన్ని ట్రాన్సాక్షన్స్ జరిగాయి. జరిగినవన్నీ ఒకే లాగిన్ మీద. అది కూడా కిషోర్ లాగిన్ మీద.”

“హైదరాబాద్‌లో ఏదో వాళ్ళు ప్లాన్ చేసారు. ఆ కాన్వర్సేషన్‌లో అదే తెలుస్తుంది. కాని ఏంటనేది తెలియడంలేదు. ఆ ప్లాన్‌కు సంబంధించిన ఫైల్ కూడా పంపినట్లు అందులో మెన్షన్ చేసారు. కాని అదేంటి....ఆ ఫైలేంటి ఎక్కడుంది తెలియటంలేదు. కిషోర్‌ను ఎంత అడిగినా చెప్పడంలేదు.” చెప్పాడు రాజేష్.

“కానీ మా వాడికేం తెలియదు సార్...” చెప్పబోయాడు మహేష్.

“వద్దు మహేష్ పద మనం వెళదాం. సార్ రేపు వస్తాం సార్!” అని చెప్పింది స్వాతి.

బయటికి వచ్చాక “మహేష్ ఇది సీరియస్ వ్యవహారమే. కిషోర్ లాగిన్ మీద ఎవరో ఆపరేట్ చేసుంటారు... కిషోర్ లాగిన్ ఎవరికి చెప్తుంటాడు.” అడిగింది స్వాతి.

మహేష్‌కూడా ఆలోచనలో పడ్డాడు.

“ఎస్. చతుర్వేది! అవును చతుర్వేదికి లాగిన్ ఇచ్చాడు కిషోర్. మనం పబ్‌కు వెళ్ళినరోజే. ఆ రోజు నేను, కిషోర్ గొడవపడ్డాం. చివరకు వెళ్ళేముందు చతుర్వేదికి ఫైల్ ఇచ్చాడు. కాని ఆ వెంటనే ఫోన్ చేసి చతుర్వేది లాగిన్ అడిగితే కిషోర్ ఇచ్చాడు.” అంది స్వాతి.

“ఊరుకో స్వాతి!... వాళ్ళేదో ఢిల్లీ నుంచి వచ్చారు. అక్కాచెల్లెళ్ళు. వాళ్ళు ఉగ్రవాదులకు ఎందుకు హెల్ప్ చేస్తారు.” అన్నాడు మహేష్.

“ముందు ఆఫీసుకు పద.” అంది స్వాతి.

ఇద్దరూ ఆఫీసుకు వెళ్ళారు.

ప్రసాద్‌ని కలిసారు.

“సార్, చతుర్వేది, కోమలిని మీకు రిఫర్ చేసిందెవరు?” అడిగింది స్వాతి.


ప్రసాద్ నీళ్ళు నమిలాడు.

“అదీ... ఒక అమ్మాయి...” అంటూ నసిగాడు.

“ఇప్పుడు పర్సనల్ అంటూ ఏమీ ఉండదు సార్!... ప్లీజ్ చెప్పండి.” అంది స్వాతి.

“రష్మీ అని నా ఫ్రెండ్. ఆ అమ్మాయి రిఫర్ చేసింది.” అన్నాడు.

“ఫ్రెండ్ అంటే?” అనుమానంగా అడిగాడు మహేష్. కళ్ళతోనే నువ్వనుకునేదే అన్నట్లు తలూపాడు ప్రసాద్.





## గాంధీ మార్గం...

## గాంధీ కార్టూన్ ఫ్యాక్టరీ

**త**మ్ముడు గాంధీ గురించి రాయాలంటే గాంధీ 'కార్టూను' గీసినంత ఈజీ కాదు. పురుషులందు పుణ్య పురుషులు వేరయా... కార్టూనిస్టులందు గాంధీ కార్టూనిస్టు వేరయా. నేను గత నాలుగు దశాబ్దాలకు పైగా కార్టూన్లు గీస్తున్నా కార్టూనిస్టు లందరినీ నిశితంగా వారినీ, వారి కార్టూన్లను పరిశీలిస్తూ వున్నాను. కార్టూన్లు గీయడం వేరు కార్టూను ఈజీగా గీయడం వేరు. మా తమ్ముడు కార్టూను గీయడానికి మహా అయితే ఓ అయిదారు నిమిషాలకు మించి సమయం తీసుకోడని నేననుకుంటున్నాను. ఎందుకంటే అతనికి పెన్సిల్, రబ్బరు, స్కేలు ఉపయోగించే అవసరముండదు కాబట్టి అని అనుకుంటున్నాను.

కార్టూన్లు గీయడం వేరు పుంఖానుపుంఖాల కార్టూన్లు గీయడం వేరు. మన కార్టూనిస్టులలో అలా పుంఖానుపుంఖాలు కార్టూన్లు గీసేవారు బహు అరుదు. నాకు తెలిసి ఆ రోజుల్లో శంకర్ సాగర్ ఆ తరువాత రోజుల్లో యంఐకిషన్‌లనే నేను చూసాను. ఆ విధంగా కార్టూన్లు టన్నులు టన్నులు గీసేవారు. వారు ఎన్ని కార్టూన్లు గీసినా వందల్లో గానీ, వేలల్లో గానీ కార్టూన్లో ఏమాత్రం హ్యూమర్ తగ్గకుండా గీయడం వారిలో వున్న ప్రతిభ....అలాగే గాంధీ ఎన్నివేల కార్టూన్లు గీసినా హ్యూమర్ తగ్గకుండా గీస్తాడు. అతని బొమ్మలు కూడా విపరీతమైన నవ్వు తెప్పిస్తాయి. అంతేకాకుండా ఒకే సబ్జెక్టు మీద వందల, వందల కార్టూన్లు (అప్పులు, సినిమాలు) గీసిన ఏకైక కార్టూనిస్టు గాంధీయేనని నేను ఘంటాపదంగా చెప్పగలను. గాంధీ కార్టూన్లు, కార్టూన్లు నేర్చుకోవాలనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడతాయి. గాంధీకి వందలు, వేలల్లో అభిమానులుండొచ్చు గానీ మా తమ్ముడికి నేను మొదటి అభిమానిని. ప్రత్యేక సంచిక గాంధీ పేరు మీద రావడం ఎంతో ఆనందకరం.



గాంధీకి నా శుభాకాంక్షలు.

–బాచి

"ఆమె నెంబర్ వుందా?" అడిగింది స్వాతి.

"ఎందుకు నేనే చేస్తాను." అని ఫోన్ కలిపాడు ప్రసాద్.

"హలో! ఆ రష్మీ... అదే ఆ అన్నాచెల్లెళ్ళను పంపావు కదా! వాళ్ళు నీకెలా తెలుసు?" అడిగాడు.

"ఏంలేదు. వాళ్ళు ఆఫీసుకు రాలేదు. ప్రాజెక్ట్ వర్క్ అర్జెంట్. ఫోన్ కలవడంలేదు. అందుకని..." అని మళ్ళీ వివరణ ఇచ్చుకున్నాడు.

"నీకు పరిచయం లేదా...మరి...మోహన్ ఇచ్చాడా?... మోహన్ ఎవడు?" కోపంగా అడిగాడు ప్రసాద్.

"ఊఁ" ఉరిమాడు మహేష్.

"సరే! ఆ మోహన్ నెంబర్ ఇవ్వు." అని నెంబర్ తీసుకున్నాడు ప్రసాద్.

అలా ఆ చెయిన్ 4, 5 నెంబర్లు మారి చివరకు రహీమ్ అనే వాడి దగ్గర ఆగింది.

వాడి ఫోన్ కలవటం లేదు.

వాళ్ళుండే రూమ్ దగ్గరకు వెళ్ళారు స్వాతి, మహేష్. అక్కడ వాళ్ళు లేరు. తాళం వేసి ఉంది. ఏం చేయాలా అని ఆలోచిస్తుండగా అక్కడికి ఓ ముస్లిం వ్యక్తి వచ్చాడు.

"భయ్యా నహీ హై క్యా..." అడిగాడు.

ఎవరన్నట్లు చూసాడు వారిద్దర్ని.

"వహీ ముస్తాక్ భయ్యా... ఇదర్ రహతా హైనా." ఇద్దరూ అర్థం కానట్లు చూసారు.

"ఆజ్ ఫ్రైడే. ముస్తాక్ నమాజ్‌కు రావాలే. రాలేదు. అందుకే నమాజ్ అయిపోయాక ఇటు వచ్చినా..." అన్నాడతడు.

"ముస్తాక్ ఎవరు?" అడిగాడు మహేష్.

"మీకు తెలియదా? ముస్తాక్ భాయ్ అహ్మదాబాద్ నుంచి వచ్చాడు... ఆయన బీబీ ముంతాజ్ కూడా లేదా?" అడిగాడు అతడు.

మళ్లీ ఏదో అడగబోయిన మహేష్‌ని చూపులతోనే వారించింది స్వాతి.

అతను వెళ్ళగానే స్వాతి రాజేష్‌కి ఫోన్ చేసింది.

"సార్!... మా ప్రాజెక్ట్‌లో మరో ఇద్దరు ఉన్నారు. వాళ్లిద్దరూ కొత్తగా వచ్చారు. వాళ్ళ పేర్లు చతుర్వేది, కోమలి అని చెప్పారు. అన్నాచెల్లెళ్ళు అన్నారు.... బ్రాహ్మిన్స్ అని చెప్పుకున్నారు. కాని వాళ్ళ అసలు పేర్లు ముస్తాక్, ముంతాజ్ వాళ్లు అన్నాచెల్లెళ్ళు కారు... భార్యాభర్తలు." చెప్పింది స్వాతి.

తల పట్టుకున్నాడు మహేష్.

"అంటే కోమలి నన్ను కావాలనే ట్రాప్ చేసింది. చతుర్వేది నిన్ను ట్రాప్ చేయాలని చూసాడు. మనల్ని డైవర్ట్ చేసి....వాళ్ళ పని వాళ్ళు చేసుకున్నారు. దొంగ నా...." అంటూ స్వాతిని చూసి బూతు మింగేసాడు.

"పద! లాయర్‌ని తీసుకు రమ్మన్నాడు ఆఫీసర్." అని చెప్పింది స్వాతి.

ఇద్దరూ కలిసి లాయర్‌ను కలవడానికి బయలుదేరారు.

మహేష్ బైక్ స్టార్ట్ చేసాడు.

ఇంతలో... సడెన్‌గా ఓ బ్లాక్ ఇన్నోవా వచ్చింది. అందులో ఇద్దరు దిగారు. స్వాతిని పట్టుకుని లోపలేసుకుని వెళ్ళిపోయారు.

షాక్ తిన్న మహేష్ ఇన్నోవాను ఫాలో అయ్యాడు.

వాళ్ళు గల్లీలు గల్లీలు తిప్పటం మొదలెట్టారు. నాలుగైదు మలుపులు తిరిగేసరికి ఇన్నోవా కనపడలేదు మహేష్‌కి.

బైక్ ఆపి తల పట్టుకున్నాడు.

రాజేష్‌కి ఫోన్ చేద్దామంటే నెంబర్ లేదు.

వెంటనే ప్రసాద్‌కి ఫోన్ చేసి విషయం చెప్పాడు.

అక్కడే బైక్ మీద వెతుకుతూ తిరగడం మొదలెట్టాడు.

ఇన్నోవాలో ఉన్న స్వాతిని అటొకడు ఇటొకడు కూర్చుని పట్టుకున్నారు. కళ్ళకు కాటుక, కళ్ళలో కరుకుదనం, బలంగా ఉన్న చేతులు,

వాళ్ళను చూడగానే వాళ్లెవరో అర్థమైపోయింది స్వాతికి. కాని ఎలా తప్పించుకోవాలి అర్థం కావడంలేదు.

వాళ్ళు ఫోన్లో మాట్లాడుతున్నారు.

"లడకీ మిలీ....క్యా కర్‌నా.....లగ్‌తా హై ఇస్ కో మాలూమ్ హో గయా." అంటున్నాడు.

"ఠీక్ హై!" అంటూ ఫోన్ పెట్టేసాడు.

పక్కవాడికి సైగ చేసాడు.

వెహికల్‌ని ఓపెన్ ప్లేస్ దగ్గరికి తీసుకొచ్చారు. స్వాతిని కిందకు దించారు.

వాళ్ళు చుట్టూ చూసుకుంటున్నారు.

ఒకవైపు దర్గా కనపడుతుంది. మరోవైపు ఓపెన్‌ప్లేస్... దూరంగా ఇళ్ళు కనపడుతున్నాయి.

చుట్టూ చూసిన స్వాతి ఒక్కసారిగా ఉన్న పళాన పడిపోయింది.

అది చూసినవాళ్ళు ఏ మాత్రం కంగారు పడలేదు.

ఇంకా చుట్టూ చూసుకుంటున్నారు.

కారులో ఉన్నోడికి బయట నిలబడ్డవాడు సైగ చేసాడు. వాడు గన్ తీసి ఇచ్చాడు.

ఇంతలో ఫోన్ మోగింది.

ఒకడు ఫోన్ మాట్లాడుతున్నాడు. రెండో వాడు చుట్టూ చూసుకుంటున్నాడు. వెహికల్ డ్రైవ్ చేసేవాడు కిందకు దిగలేదు.

కళ్ళు తెరిచి చూసింది స్వాతి.

స్పృహ తప్పినట్టు నటిస్తే వాళ్ళు డైవర్ట్ అవుతారని ఎక్స్‌పెక్ట్ చేసింది.

అనుకున్నట్లే అయింది.

లక్కీగా ఫోన్ కూడా వచ్చింది.


కారు ఆగిన దగ్గరే తుప్పు పట్టిన స్టీల్ రాడ్ ముక్క కనపడింది.


నెమ్మదిగా జరిగింది అటువైపు చేత్తో కష్టపడి ఆ రాడ్‌ను అందుకుంది.


వాడు ఫోన్ మాట్లాడటం అయిపోయింది. గన్ తీసుకుని స్వాతి పడి ఉన్న వైపు తిరిగాడు కాల్చడానికి. కాని అక్కడ స్వాతి లేదు. ఏమైంది అని వాడు చూస్తుండగా వాడి నెత్తి మీద షాట్ పడింది.

తల పట్టుకుని వాడు చూసేసరికి ఎదురుగా రాడ్ పట్టుకుని కాళికాదేవిలా నిలబడి వుంది స్వాతి. **(సశేషం)**

# మనోహారం





# డబ్బులిస్తామంటే కార్టూనిస్టులు పుట్టుకొచ్చేయరు!

## -గాంధీ

**గాంధీ! తెలుగు కార్టూన్ ప్రపంచంలో ఈ పేరు తెలియని వారుండరు! అప్పుల కార్టూన్లు తలచుకోగానే ఈయన పేరు గుర్తుకు రాక మానదు. కార్టూన్ రంగంలో ఉంటూనే సినిమా దర్శకత్వం వహించిన గాంధీగారి ప్రత్యేక సంచికలో మన కార్టూనిస్టులు అడిగిన ప్రశ్నలతో రూపొందించిన ఈ 'ఇంటర్వ్యూ' ఈ సంచికకు ప్రత్యేకం!**

**జయదేవ్:** మీ సినిమా పరిజ్ఞానం, మీ కార్టూన్ హాబీని ఏవిధంగా ప్రభావితం చేసిందో చెప్పండి గాంధీ.

✦ **సినిమాల మీద కార్టూన్స్ వేయడానికి ఉపయోగపడింది. అంతే సర్.**

**బ్నిం:** పెన్సిల్ స్కెచ్ లేకుండా బొమ్మలు వేయడం మీకు ఎలా సాధ్యపడింది?

✦ **నేను వేసే బొమ్మలకు పెన్సిల్ స్కెచ్ అవసరమా సర్ ?**

**బాచి:** తమ్ముడూ గాంధీ! నిన్నెప్పటి నుండో ఓ ప్రశ్న అడుగుదామనుకుంటున్నాను. ఇప్పటికి దొరికావు. ఒకే సబ్జెక్ట్ మీద అన్ని వందల కార్టూన్లు ఎలా గీయగలుగుతున్నావు.... ఆ కిటుకేదో మాకు కూడా చెప్పొచ్చుగా..?

✦ సారీ... ఆ కిటుకు చెబితే అప్పుడు నా గొప్పేమి వుంటుంది?

**ఏవీఎమ్:** కార్టూన్లు... బహుమతులు పై మీ అభిప్రాయం?

✦ **నా కార్టూన్లకు బహుమతి రాకపోతే న్యాయ నిర్ణేతలకు టేస్ట్ లేదని మా ఆవిడ అంటుంది. నేనూ కరెక్ట్ అంటాను.**

**రామ్‌శేషు:** మీకు సినిమా, కార్టూన్లలో ఏది తృప్తి, గుర్తింపుని ఇచ్చిందని భావిస్తున్నారు?

✦ కార్టూన్స్ వేయడం నాకు ఇష్టమైనా... సినిమా అనేది చదువు రాని వాళ్ళని కూడా మనవైపు తిప్పుకోవచ్చు. కాబట్టి...

**సరసి:** మీరు బాపు గారి వద్ద సినిమాలకి సహాయకులుగా పని చేసిన అదృష్టవంతులు. వారి నుంచి మెప్పు పొందిన ఒక సందర్భం, చీవాట్లు తిన్న ఒక సందర్భం చెప్పండి. (గాంధీ అంటే నిజాయితీకి మారు పేరు).

✦ **బాపూగారి మీద గౌరవంతో కూడిన భయం వల్ల మెప్పు కంటే చివాట్లే ఎక్కువ తినేవాడ్ని. అన్నీ సినిమా షూటింగ్‌లో 'కంటిన్యూటీ' కి, 'ప్రాపర్టీస్' కు సంబంధిచినవే. బుడుగు షూటింగ్‌లో గడప దగ్గర బుడుగు పౌడర్ చల్లితే దాంతో బాబాయ్ కాలు జారి పడాలి... ఈ షాట్ కోసం బాపూగారు టాల్కం పౌడర్ పెద్ద డబ్బా తెప్పించమన్నారు. నేను పొదుపు చేసే ఉద్దేశంతో మైదాపిండి అయినా బాగా జారుతుందని చెప్పి అది తెప్పించాను. అది సరిగా పని చేయలేదు. దాంతో నన్ను బాగా చివాట్లు పెట్టారు.**

**కృష్ణ:** మీరు అప్పుల మీద, సినిమాల మీద వందలాది కార్టూన్లు వేశారు. ఆ రెండు సబ్జెక్టుల మీదే ఎక్కువ కార్టూన్లు వెయ్యటానికి కారణం ఏమైనా ఉందా?

✦ నేనున్నది సినిమా ఫీల్డ్ కాబట్టి వాటి మీద ఎక్కువ కార్టూన్లు వేయడం జరుగుతోంది. ఇక అప్పుల కార్టూన్లు ఐతే అవి ఆంధ్ర భూమికి ఎన్ని పంపితే అన్నీ పబ్లిష్ చేసే వాళ్ళు. దాంతో అవే ఎక్కువ వేసేవాడ్ని.

**లేపాక్షి:** నా కార్టూన్లు చూసి కార్టూన్లు వెయ్యడం నేర్చుకున్నావు... చిన్నప్పట్నుంచీ నా ప్రతి గీతనూ గమనిస్తూ వచ్చావు. అయినా నీ గీతల్లో నా నీడ కొంచెం కూడా పడలేదు... అలాగే రాతల్లో పడలేదు. అయిడియాలకు అసలు పొంతనే ఉండదు. ఇది నా అభిప్రాయం కాదు... నా వద్ద కొంతమంది వెలిబుచ్చిన అభిప్రాయం.

✦ **మొదట్లో నీ బొమ్మలు చూసి నాకు వేయడం కష్టం అనిపించి**

**వేరే కార్టూనిస్టుల బొమ్మల్ని ప్రాక్టీస్ చేశా.. మిగతా వాటికి నా దగ్గర ఆన్సర్లు లేవు.**

**లాల్:** మీరు ఇబ్బడిముబ్బడిగా ఒకే టాపిక్ 'అప్పులవాళ్ళ' మీద కార్టూన్లు వేశారు... వేస్తున్నారు... ఇంకా వేస్తారు కూడా (నేను ఆంధ్రభూమి వీక్లీలో రెగ్యులర్ గా చూసేవాడిని) కానీ ఈ టాపిక్ పైన వెయ్యడానికి రిపీటవకుండా బోరు కొట్టకుండా... నవ్వు పుట్టించే ఇన్ని ఐడియాలెలా వస్తాయండి? ఆ సీక్రెట్ చెప్పండి? మీరేమన్నా అప్పులు ఇస్తుంటారా?

✦ **ఓ సారి ఆంధ్రభూమి కి అప్పుల మీద కొన్ని కార్టూన్స్ పంపాను. అన్నీ పబ్లిష్ చేశారు. దాంతో అప్పటినుండి పనికట్టుకుని అప్పుల మీద ఎక్కువగా కార్టూన్స్ వేయసాగేను. ఇకపోతే ఒకవేళ నేను అప్పులిస్తే వాటిని వసూలు చేసుకోవడంతోనే సరిపోతుంది. ఇక కార్టూన్స్ గురించి ఆలోచించే వ్యవధి ఎక్కడుంటుంది?**

**నాగ్రాజ్:** మిమ్మల్ని ఎక్కువగా ఇబ్బంది పెట్టేది ఎవరు?.. మీలో కార్టూనిస్టా? లేకసినీ దర్శకుడా? సృజన పరంగా!

✦ **సినిమా దర్శకుడే... హీరో, ప్రొడ్యూసర్ తో పాటు చాలా మందిని కన్విన్స్ చేయాల్సి వుంటుంది.**

**కె.సీతారామారావు:** గాంధీ గారు మీ పేరుబలంతో సొంత పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వస్తే భలే ఛాన్స్ తగిలే అవకాశం ఉంది కదా?

✦ **గాంధీ అనే పేరుకు ఇంకా బలం ఇంకా ఎక్కడుంది సర్... వుందని మీకు రాహుల్ గాంధీ చెప్పాడా?**

**పుష్ప:** గాంధీ గారూ! సినిమాలలో నటించే హీరోలు అకస్మాత్తుగా రాజకీయాల్లోకి ఎందుకు దిగుతున్నారు? పరువు కోసమా? లేక ప్రతిష్ఠ కోసమా?

✦ **నేను సినిమా ఇండస్ట్రీలో వున్నాను. మీరు ఈ ప్రశ్న నన్ను అడగడం భావ్యం కాదు.**

**వద్దేపల్లి వెంకటేష్:** గాంధీ గారు! అప్పులోళ్ళ కార్టూన్లు అంటే ఠక్కున మా లాంటి కార్టూనిస్టులకు, తెలుగు పాఠకులకు మీరే గుర్తొస్తారు. మీకు సినిమా దర్శకత్వంలో కూడా అనుభవం ఉంది కదా! ఇదే అప్పు సబ్జెక్ట్‌పై ఒక మంచి కామెడీ సినిమా తీస్తే చూడాలని ఉంది. గతంలో వచ్చిన రాజేంద్రప్రసాద్ 'అప్పుల అప్పారావు' సినిమాకు సీక్వెల్ అయితే మరీ బాగుంటుంది అని నా అభిప్రాయం. మీరేమంటారు?


✦ **ఓకే వెంకటేష్ గారు! నేనూ మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. కాకపోతే మీ కోరిక నెరవేరాలంటే మనకు ఓ ప్రొడ్యూసర్ దొరకాలి. అంచేత మీరు నిర్మాతను వెతికే పని మీద వుండండి ప్లీజ్!**

**రామశర్మ:** మీరు సినిమా డైరెక్టర్ కూడా కనుక, మీరు వేసిన వేలాది కార్టూన్లలోంచి కొన్ని ఐడియాల ఆధారంగా, ఏదన్నా సినిమాలో కొన్ని కామెడీ సీన్లు క్రియేట్ చేయచ్చు కదా గాంధీ గారూ? లేక ఇప్పటికే అలా చేసారా? చేస్తే ఏ సినిమా(ల)లో?

✦ నేను చేసిన సినిమాలు మీరు చూసుంటే మీరు నన్ను ఈ ప్రశ్న అడిగేవారుకాదు.

**భువన్:** గాంధీ గారూ! సినీ దర్శకునిగా విజయవంతమైన చిత్రాలు తీసి, ఇప్పుడు ఎందుకు మౌనంగా వున్నారు... ఇప్పటిదాకా ఎన్ని వేల కార్టూన్లు గీశారు... మీ సోదరులు లేపాక్షి గారి ప్రభావం మీ మీద వుందా... మనోహర్ రెడ్డి కార్టూనిస్ట్ గాంధీ అవటానికి కారణమేమిటి?

✦ **నేను తీసిన నాలుగు సినిమాల్లో ఒకటే హిట్ అయింది. అందుకే మౌనంగా వున్నాను. ఎన్ని కార్టూన్స్ వేశానో నిజానికి నేను లెక్కపెట్టుకోలేదు... నా మీద మా అన్న ప్రభావం వుందో లేదో మీరే చెప్పాలి. యండమూరి గారి డబ్బు టు ది ఫవరాఫ్ డబ్బు నవల చదువుతున్నప్పుడు అందులో గాంధీ అనే క్యారక్టర్ బాగా నచ్చింది... అదో కారణమైతే మరోటి ఈ పేరైతే ఆడ్‌గా వుంటుందని... అందరూ బాగా గుర్తు పెట్టుకుంటారని!**




**సాయికృష్ణ:** సర్! మనం ఈ ప్రపంచాన్ని ఉద్ధరించడానికి నవ్వు సత్యాగ్రహం చేపట్టి పాదయాత్ర చేపడితే... కొందరు స్కేటింగ్ షూజ్ డొనేట్ చేస్తామంటున్నారు! తీసుకుందామా? వద్దా?


✦ **స్కేటింగ్ షూజ్ కోసం పాదయాత్ర చేయాలా... వద్దని చెప్పేయండి సర్!**

**తోపల్లిఆనంద్:** అప్పుల మీద బోలెడు కార్టూన్లు వేశారుకదా, అప్పు తీసుకున్నప్పుడున్న హుషారు తీర్చేటప్పుడు ఉండదు ఎందుకని? మీరేమైన కనిపెట్టారా?

✦ **అదేదో కనిపెట్టడానికి తీసుకున్న అప్పులు నేను తీరిస్తేగా!**

**బీవీఎస్:** కప్పు-పప్పు-తప్పు...అనే పదాలతో... మీ (మార్కు) కార్టూన్ డైలాగు కావాలి! ఏమి పుట్టాలో... నాకు తెలుసు- మీకు తెలుసు!

✦ **నేను కార్టూనిస్టుని... అవధానిగారిని అడగాల్సిన ప్రశ్న బై మిస్టేక్ నన్ను అడిగినట్టున్నారు.**




**శ్రీ:** గాంధీ గారు! తెలుగు కార్టూన్లో మూస పద్ధతి తగ్గించి, నాణ్యమైన స్థానిక తెలుగుదనంతో పాటు, వ్యంగ్యప్రాధాన్యత గల ఆధునిక ఆలోచనలు(కార్టూన్ ఐడియాలు) కూడా ప్రయత్నించి సఫల మయ్యే అవకాశం చాలా తక్కువ అనిపిస్తుంది. ఇందులో నిజం ఉందని మీరూ భావిస్తారా? అలాంటి మార్పు అవసరమంటారా? ఒకవేళ అవసరమనుకుంటే, మార్పు ఎక్కడ మొదలవ్వాలంటారు?

✦ **ఈ ప్రశ్న జయదేవ్ గారిలాంటి వారిని అడగాలి. నన్ను కాదు.**

**మోహన్:** మీ అభిమాన కార్టూనిస్టులు ఎవరు ?

✦ **తెలుగు కార్టూనిస్టుల గురించి అయితే నేను చెప్పకపోవడం మంచిదేమోనని నా ఫీలింగ్. చెబితే మిగతావాళ్ళు నొచ్చుకునే ప్రమాదం వుంటుంది.**

**చక్రవర్తి:** మనోహర్ గారూ... అయ్యో అటు ఇటు చూస్తారేం... గాంధీ గారూ... మిమ్మల్నేనండీ... మీరు మనోహరంగా ఫీలయ్యేది... ఎవరి కార్టూన్లో... గాంధీ గారిలా నిజం చెప్పండి.

✦ **ఫేమస్ కార్టూనిస్ట్ వేసిన కార్టూన్లు అయినా కొన్ని నాకు నచ్చవు. చిన్న కార్టూనిస్ట్‌లు అయినా ఒకసారి వాళ్ళు వేసినవి నాకు నచ్చుతాయి. ఫలానా కార్టూనిస్ట్ అని చెప్పలేను సర్!**

**శంబంగి:** చిరంజీవి 'గాంధీ' గారూ! మీ కార్టూన్లు ఎక్కువ శాతం అప్పులు గురించి గీస్తూ నవ్వులు పండిస్తారు కదా... మీరు అప్పులు ఇస్తారా... చేస్తారా... లేక ఎగొట్టేస్తారా?

✦ **సమయం సందర్భాన్ని బట్టి మూడూ చేస్తుంటాను.**

**ఎమ్.ఎ.రవూఫ్:** గాంధీగారు! ఇంతవరకు ఏ వైరస్ మీద కూడా కార్టూన్లు రాలేదు... కాని కరోనా వైరస్ మీద లెక్కలేనన్ని కార్టూన్లు వచ్చాయి. ఎందుకంటారు?

✦ **కరోనా వైరస్‌కు ప్రపంచ ఖ్యాతి లభించింది కాబట్టి.**

**టి.ఆర్.బాబు:** మీరు వేసే కార్టూన్లలో బొమ్మలకు ప్రాధాన్యత ఇస్తారా క్యాప్షన్‌కి ప్రాధాన్యత ఇస్తారా? కార్టూన్ బొమ్మలలో అనాటమీ విషయంలో మీ అభిప్రాయం ?

✦ రెండింటికీ ఇస్తాను. కాప్షన్ బ్రీఫ్ గా ఉండేట్టు చూసుకుంటాను. కార్టూన్ బొమ్మల్లో అనాటమీ వుండాలి.కానీ illustrationల్లాగా అందంగా వుండకూడదు అనేది నా అభిప్రాయం.

**అరుణ్:** కార్టూనిస్టుల్ని తిట్టుకునే వర్గాలు చాలా ఉంటాయి. మెచ్చుకునే వర్గం ఒక్కటి చెప్పండి?

✦ **కార్టూనిస్ట్ భార్యలు. కార్టూన్లకు రెమ్యూనరేషన్ వచ్చినప్పుడు!**

**నాగిశెట్టి:** అయ్యా... గాంధీ గారూ! కోప్పడమాకండి. మనలోమాట! మీరు వడ్డీలకి సినిమావోళ్లకి కథలు అప్పిస్తుంటారట కదా?! ఏ మాత్రం గిడుతుందేమిటి?.

✦ **మీరు చెప్పింది నిజమే నాగిశెట్టి గారు! కానీ ఇలాంటి విషయాలు పర్సనల్‌గా చెప్పలేను. ఇన్‌కం ట్యాక్స్ ప్రాబ్లమ్స్ వస్తాయి.**

**పద్మ:** మన కార్టూన్లలోని డైలాగ్స్‌ని టి.వి.ప్రోగ్రామ్స్‌లోనూ... సినిమాలలోనూ... యఫ్.బి.లోనూ మన పర్మిషన్ లేకుండా వాడేసుకుంటున్నారు. దీనిని అరికట్టడం ఎలా?

✦ **మనం కార్టూన్లు వేయడం మానేస్తే సరి!**

**ప్రసాద్ కాజా:** మహాత్మగాంధీజీ నిరాడంబరంగా ఉంటూ, దేశప్రజానికానికి అనేక సందేశాలు ఇచ్చారు. అలాగే మీరూ మీ కార్టూన్స్ బొమ్మలు కూడా నిరాడంబరంగా వేస్తూ, చక్కటి చురకలు, సందేశాత్మక మైనవి, హాస్యాత్మకమైనవి... ఇలా ఎన్నో రకాల కార్టూన్లు వేసారు/వేస్తున్నారు. మీరెక్కువగా ఎలాంటి కార్టూన్స్ అంటే ఇష్టపడతారు?

✦ **ప్రసాద్ కాజా గారు! నేనెంత గొప్ప వాడినో మీరు బాగా అర్థం చేసుకున్నారు. అందుకు మీకు థాంక్స్ తప్పకుండా చెప్పాలి... ఇకపోతే నేను నవ్వు తెప్పించే కార్టూన్లని అత్యంత ఎక్కువగా ఇష్టపడతాను... ఫర్ ఎగ్జాంపుల్...నేను వేసే కార్టూన్లు.**

**డా॥రావెళ్ళ:** కార్టూన్లలోని నవ్వులను కథలలో కురిపించవచ్చు కదా?

✦ **నేను ఆ పనే చేశాను సర్!**

**వందన శ్రీనివాస్:** 'అప్పు' అంశం పై మీరెక్కువ కార్టూన్లు వేసారు... మీకు ఆ సబ్జెక్టు అంత నచ్చిందెందుకు?

✦ **అప్పుల కార్టూన్లు ఆంధ్రభూమికి ఎన్ని పంపితే అన్నీ పబ్లిష్ చేసేవాళ్ళు. దాంతో అవే ఎక్కువ వేసేవాడ్ని.**

**హర గోపాల్:** మీ కార్టూన్లు చాలా బాగుంటాయి... కార్టూన్లని పత్రికలు ఇప్పుడెక్కువగా ఆదరించడం లేదు కదా మీ ఫీలింగ్ ఏంటీ?

✦ **కార్టూన్లని హాస్యానందం ఆదరిస్తోంది. అందుకు మనం సంతోషించాలి. ఇక మిగతా పత్రికలన్ని అవసాన దశలో వున్నాయి. అవి ఆదరించక పోయినా మనకు వచ్చే నష్టమేమీ లేదు.**

**సురేంద్ర:** విడాకులు మీద చాలా కార్టూన్స్ గీశారు. అసలు ఆ ఆకులు మీద ఎందుకు అంతా ఇంట్రెస్ట్ సార్?

✦ **నాకు పెళ్లైంది కాబట్టి సర్ !**

**ప్రణతి:** కార్టూన్లకు డబ్బులు బాగా ఇచ్చేట్టు వుంటే ఎక్కువ మంది కార్టూనిస్టులు పుట్టుకుచ్చేవాళ్ళా?

✦ అలా ఏమీలేదు! డబ్బులిస్తామంటే కార్టూనిస్టులు పుట్టుకొచ్చేయరు. దానికి చాలా టాలెంట్ కావాలి. వంద పేజీల్లో చెప్పలేని విషయాన్ని కార్టూనిస్ట్ ఒక కార్టూన్‌లో చెప్పగలదు.

మనోహర కథలు

# సినిమా పిచ్చోడు

గాంధీ

**“దే**వానంద్....సిన్మాకొస్తావా?” అని అడిగాడు నారాయణ ఏదో సినిమా పత్రిక తిరగేస్తూ.

“పోవయ్యా! నీకెప్పుడూ సినిమాల గోలే!” అన్నాడు దేవానంద్ సైకిల్‌కి గాలి కొడుతూ.


“మంచి సినిమారా బాబూ! హీరో ఓబులేసు మొదటిసారి ఇందులో డబుల్ యాక్షన్ చేసాడు.”

“ఆయనగారి సింగిల్ రోల్ చూడ్డమే కష్టం! ఇంకా డబుల్ యాక్షన్ ఎవడు చూస్తాడు?” అన్నాడు దేవానంద్, సైకిల్‌కి గాలి కొట్టడం ఆపి.

“ఏంట్రా నీ బతుకు! సైకిల్ షాపు తప్ప ఇంకేదీ పట్టించుకోవు. అలా అయితే లైఫ్‌లో థ్రిల్లేముం టుంది చెప్పు?” అన్నాడు నారాయణ బల్లమీద కూర్చుంటూ.

“నీకంత థ్రిల్లింగ్‌గా వుంటే నువ్వెళ్ళి చూడరా! అంతే గానీ నేన్రాను.” అన్నాడు సైకిళ్ళకున్న దుమ్ము దులుపుతూ.

“నీలాంటి టేస్ట్‌లెస్ ఫెలోని రమ్మని అడగడం నాదే బుద్ధి తక్కువ.” అని అక్కడ్నుంచి లేచి వెళ్లిపోయాడు నారాయణ.



నారాయణకు పెళ్లికెదిగిన కూతురు ఇంట్లో వున్నా అప్పటికి కూడా అతనికి ఏ మాత్రం బాధ్యత లేదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే చాలు, హీరోల అభిమాన సంఘం అధ్యక్షుడిలా చాలా హడావిడి చేసేస్తాడు. తన అభిమాన హీరో సినిమా నచ్చితే చూసిన సినిమానే మళ్లీ మళ్లీ చూస్తాడు. కొన్ని సినిమాలైతే పది పన్నెండుసార్లు చూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. చూడాల్సిన సినిమాలు ఇంకేవీ ఊళ్ళో లేకపోతే దేవానంద్ సైకిల్ షాపు దగ్గర కూర్చొని అక్కడికొచ్చిన ఆవారా బ్యాచ్‌తో సినిమాల గురించో, లేక సినిమావాళ్ళ గురించో చర్చిస్తూ గడిపేస్తూ వుంటాడు నారాయణ.

క్లుప్తంగా చెప్పాలంటే నారాయణ అనే శాల్తీ పనీ పాటా లేని ఓ సినిమా పిచ్చోడు.

ఓరోజు పొద్దున్నే దేవానంద్ సైకిల్‌షాపు దగ్గరకు వచ్చాడు నారాయణ.

“ఎవరు బాబూ నువ్వు?” అడిగాడు నారాయణ అక్కడ సైకిళ్ళు తుడుస్తున్న ఓ యువకుణ్ణి ఉద్దేశించి.

“నా పేరు ఆదికేశవుడండి. నిన్ననే ఇక్కడ పన్లో చేరాను.” అన్నాడు వాడు.

“ఏ ఊరు?”

“మాది కడప దగ్గర పల్లెండి.”

“దేవానంద్ ఏడి?” అడిగాడు నారాయణ కూర్చుంటూ.

“స్పేర్‌పార్ట్స్ తేవడానికి ఓల్డ్‌టౌన్ వెళ్ళాడు.” అన్నాడు వాడు.

“సరే గానీ ఈ వీధి చివర్లో ఓ పాన్‌షాప్ వుంటుంది. అక్కడి కెళ్ళి నాకు జర్దాపాన్ ఒకటి తీసుకుని రా పో!” అని పది రూపాయల నోటు ఇచ్చాడు.

“మా సేరు వస్తే నన్ను తిడతాడు, నేను వెళ్ళన్సార్!” అన్నాడు ఆది.

“వాడు నా ఫ్రెండేలే, వస్తే నే చెబుతా పో!” అన్నాక పాన్ తీసుకురావడానికి వెళ్లాడా యువకుడు.

ఇంతలో ఇరవై సుమోలు వచ్చి సైకిల్ షాపు ముందు ఆగాయి. అందులోనుండి పెద్ద పెద్ద కత్తులతో, వైట్ అండ్ వైట్ డ్రెస్సులు వేసుకున్న కిరాతకుల్లాంటి మనుషులు దిగి, అక్కడే వున్న నారాయణ దగ్గరకు వచ్చి ఓ ఫోటో చూపించి “మేము రాయలసీమ ప్రకాష్‌రెడ్డి అనుచరులం, వీడ్ని ఎక్కడైనా చూసావా?” అని అడిగాడు.

ఆ ఫోటోలో ఉన్నది ఆదికేశవుడు!

ఆశ్చర్యంలోంచి క్షణంలో తేరుకున్న నారాయణ “నాకు తెలీదు!” అని అబద్ధమాడేసాడు.

సుమోల్లో వచ్చినవాళ్ళు వచ్చినంత వేగంగా వెళ్ళిపోయారు.

ఆదికేశవుడు ఎంత గొప్ప వ్యక్తి అయితే రాయలసీమ ఫ్యాక్షనిస్టు ప్రకాష్‌రెడ్డి మనుషులు సుమోల్లో వెతుక్కుంటూ వస్తారు? ఆదికేశవుడు పైకి సామాన్యుడిలా కనిపించినా, కచ్చితంగా అతడికో గొప్ప ఫ్లాష్ బ్యాక్ వుంటుందని నారాయణ ఊహించాడు.

'నో డౌట్! ఆదికేశవుడు ఓ వ్యక్తి కాదు, శక్తి! ఇంద్ర సినిమాలో టాక్సీ నడుపుకునే చిరంజీవో, సమర సింహారెడ్డి సినిమాలో హోటల్లో పని చేసే బాలకృష్ణో, సింహాద్రి సినిమాలో ఓ పెద్దింట్లో పనివాడుగా వుండే జూనియర్ ఎన్‌టిఆర్ లాంటి క్యారెక్టరే ఆదికేశవుడు!' అని నారాయణ ఓ నిర్ణయానికి వచ్చేసాడు.

ఇంతలో పాన్ తీసుకుని ఆదికేశవుడు వచ్చాడు. ఇప్పుడు ఎందుకో ఆదికేశవుడి మొహంలో ఒకరకమైన తేజస్సు కనిపించింది నారాయణకు.

ఇంతలో... దేవానంద్ కూడా వచ్చాడు.

"ఒరేయ్ దేవానంద్! ఆదికేశవుణ్ణి నా ఇంటి అల్లుణ్ణి చేసుకోబోతున్నా! ఈ రోజు నుండి నీ షాపులో పని చేయడు, ఇంకెవర్నయినా చూసుకో." అన్నాడు నారాయణ ఆదికేశవుడి చెయ్యి పట్టుకుని.

"ఏంట్రా!... నీకేమైనా పిచ్చి పట్టిందా? ఇంజనీరింగ్ చదువుతున్న నీ కూతురికి, అక్షరం ముక్క కూడా రాని వీడికిచ్చి పెళ్లి చేస్తావా?" అని అడిగాడు దేవానంద్.

"నువ్వు నాకేం చెప్పొద్దు. చెప్పినా వినను. వినినా పట్టించుకోను. నేనోసారి నిర్ణయం తీసుకున్నాక... ఆ తర్వాత ఆ దేవుడే దిగొచ్చి చెప్పినా విననని నీకు తెల్సుగా! ఈ ఆదికేశవుడే నాక్కాబోయే అల్లుడు." అని ఆదిని తీసుకుని వెళ్లిపోయాడు నారాయణ. వాళ్ళ వైపే అలా చూస్తూండిపోయాడు దేవానంద్.

ఆదికేశవుడ్ని ఇంటికి తీసుకొచ్చి భార్యకు, కూతురికి పరిచయం చేసి– "ఇతనే మనకు కాబోయే అల్లుడు!" అని అన్నాడు.

నారాయణకు ఎదురు మాట్లాడే ధైర్యం అతని భార్యకు గానీ, కూతుర్గానీ లేదు. కానీ ఘోరమైన అన్యాయం జరిగిపోతుంటే తన బిడ్డ బతుకు ఏమైపోతుందోనన్న ఆందోళనతో– "అది కాదండీ... ఆ అబ్బాయి ఎవరో... అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో తెల్సుకోకుండా....." అని అంటుండగా నారాయణ తన భార్యకేసి ఓ సీరియస్ లుక్కు ఇచ్చాడు.

అంతే! ఆవిడ అక్కడ్నుంచి తల వంచుకుని కిచెన్‌లోకి వెళ్ళిపోయింది.

ఆదికేశవుడు స్నానం చేసి వచ్చాక తెల్ల చొక్కా, తెల్లపంచె యిచ్చాడు. ఆ డ్రెస్సులో 'ఆది' పదహారు అణాల రాయలసీమ ఫ్యాక్షనిస్టులా కనిపించాడు నారాయణకి.

"ఇతనే నీక్కాబోయే భర్త!" అన్నాడు.

"మీ ఇష్టం డాడీ!" అంది రంగీల.

✦ ✦ ✦

కళ్యాణ మండపంలో ఆది, రంగీల కూర్చుని వున్నారు.

రాయలసీమ ఫ్లాష్‌బ్యాక్ వున్నవాణ్ణి తన అల్లుడిగా చేసుకోబోతున్నందుకు నారాయణ చాలా సంతోషంగా వున్నాడు కానీ... అతని భార్య మాత్రం పుట్టెడు దుఃఖంతో కుమిలి పోతోంది.

ఇంతలో అనుకోని విధంగా జరిగిందా సంఘటన!

"ఆగండి!" అన్న అరుపు విని, రంగీల మెడలో తాళి కట్టబోతున్న ఆదికేశవుడు ఆగిపోయాడు. ఆగండి అన్న వ్యక్తిని చూసి పారిపోబోయాడు! కాని ఎవరో అతణ్ణి పట్టుకుని ఆపారు.

"వీడి ఫ్లాష్‌బ్యాక్ అందరూ వినండి. ఈ ఆదికేశవుడు నా కూతుర్ని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి కడుపు చేసి, ఊరొదిలి పారిపోయి వచ్చిన నీచుడు!" అంటూ గర్భవతిగా వున్న తన కూతుర్ని అక్కడున్న అందరికీ చూపించాడా వ్యక్తి.

"మరి రాయలసీమ ఫ్యాక్షనిస్ట్ ప్రకాష్‌రెడ్డి ఇరవై సుమోల్లో వీడ్ని వెతుక్కుంటూ ఎందుకొచ్చాడు?" ఆ వ్యక్తిని ప్రశ్నించాడు నారాయణ.

"నేను ఆయన ఇంట్లో పనివాడ్ని. నా కూతురికిలా అన్యాయం జరిగిందని చెప్పాను. ఆయన ఇరవై సుమోల్లో హైదరాబాద్ వెళ్తూ, దార్లో వీడి గురించి ఎవరైనా చెబుతారేమోనని అలా అడుక్కుంటూ వెళ్లాడు... అంతే!" అని వివరణ ఇచ్చాడు ఆ వ్యక్తి.

ఇంతలో నారాయణ చెంప ఎవరో చెళ్ళుమనిపించారు.

ఆ పని చేసింది ఎవరో కాదు నారాయణ భార్యే.

"చూసావా! ఇంకో నిముషం ఆలస్యం అయుంటే నా బిడ్డ బతుకు నాశనం అయిపోయి వుండేది. ఇంకెప్పుడైనా సినిమాల గురించి మాట్లాడినా, చూసినా మర్యాదగా వుండదు, జాగ్రత్త!" అని భర్త వైపు ఫ్యాక్షనిస్టులా కళ్ళెర్రజేసి కూతుర్ని తీసుకుని నారాయణ భార్య వెళ్లిపోయింది.



## గాంధీ మార్గం...

### గాంధీ చాప్లిన్

బాపుగారి సూటితనాన్ని
రమణగారి సున్నితత్వాన్ని
ఒడిసి పట్టేసుకున్నవాడు
వాళ్ళలాగా పని చేయడమే తెల్సినవాడు
చేసిన పనికి చెయ్యి చాపడం తెలియనివాడు!
మంచి రైటర్... మంచి డైరెక్టర్...
మంచి మనసున్న వాడు...
నటించడం చేతగాని చార్లీచాప్లిన్!
భలే నవ్వుతాడు... భలే నవ్విస్తాడు...
బాధలు కనిపించకుండా
ఫేసుకి ట్రైనింగిచ్చుకున్న భోళాశంకరుడు...!
'కార్'టూన్ల 'కార్'లో టూర్లు చేస్తుంటాడు.
ఎప్పుడూ ఏదో ఆలోచిస్తునే
ఉంటాడు.
ఏదో ఒక రోజు...
ఇరగదీసే సినిమాలు
తీసి తీరుతాడు...!
తథాస్తు! –జె.కె.భారవి



# గాంధీ ఫన్ ప్రశ్నలకు- సుదర్శనమ్ పంచ్ సమాధానాలు



## ఫన్ పంచ్






✦ మాయాబజార్, మిస్సమ్మలాంటి సినిమాలే గొప్పవి... ఇప్పుడు అలాంటివి రావటం లేదని కొందరు వాపోతుంటారు... మీరేమంటారు?

**అవి గొప్పవి అనటం అభిరుచి... అవే గొప్పవి అనటం అతిశయం... అలాంటివే కాకపోయినా ఇంకోలాంటి గొప్పవి వచ్చాయని తెలియకపోవటం అజ్ఞానం!!**

✦ మీకు లేడీఫ్యాన్స్ కూడా ఉన్నారా?

**వాళ్ళు చెప్పొద్దన్నారు!!!**



✦ కార్టూనిస్ట్‌కి, కమెడియన్‌కి తేడా ఏంటీ?

**గీస్తేనే నవ్వించగలడు కార్టూనిస్ట్! చూస్తే చాలు నవ్విస్తాడు కమెడీయన్!**






✦ మీరు చేస్తున్న సీను చెత్తగా ఉందనిపిస్తే ఏం చేస్తారు?

**మీకే 'డైరెక్ట్'గా చెప్పేస్తాను.**







✦ హీరో అనేకంటే సినిమా కథంతా మీ చుట్టూ తిరిగే క్యారెక్టర్ వున్న సినిమా ఒకటి వస్తే చూడాలని ఉంది... మా కోరిక నెరవేరుతుందా?

**అలా వాళ్ళచుట్టూ తిరిగే క్యారెక్టర్లు చేసే... కొందరు ఇప్పుడు వేషాల కోసం ఆఫీసులచుట్టూ తిరుగు తున్నారు.**

✦ మీరు ప్రేమించీ, పెళ్ళి చేసుకోలేక పోయిన అమ్మాయి ఇప్పుడు ఏం చేస్తోంది?

**తనని పెళ్ళి చేసుకోలేకపోయినందుకు నేను దేవదా(డో)సుగా మారలేదని చింతిస్తోంది! నా ప్రేమని శంకిస్తోంది!!**

✦ పెళ్ళైన ప్రతి ఒక్కడూ భార్యా బాధితుడే అని నా ఫ్రెండొకడు అంటాడు... వాడినేమందాం సార్!

**వాడినేమనొద్దు... వాడి పెళ్ళాం చెవిలోను, పొరుగు పెళ్ళాల చెవిలోను పోస్ట్ చేయండి చాలూ!**

✦ సినిమా అనేది లేకుండా ఉండిఉండుంటే...!?

**ప్రకృతి లేని ప్లానెట్‌ని... స్త్రీ లేని ప్రకృతిని ఊహించలేం... అలాగే సినిమాలేని ప్రపంచాన్ని కూడా!**






**"ఓహ్! నేను వచ్చింది కొత్త ప్రదేశానికి కాదు! మా అడవిలోంచి బయటకు వచ్చా నంతే!' అనుకుంటూ ఎదురుగా కనిపిస్తున్న రహదారి వంక వింతగా చూడసాగింది.**

**అదే సమయంలో ఓ పదేళ్ళ పాప ఎంతో హుషారుగా ఆ రహదారిలో సైకిల్ తొక్కుతూ వెళుతోంది.**

**కోతి ఆశ్చర్యంతో ఆ పాపకేసి కళ్ళప్పగించి చూడసాగింది.**

ఆ పాప జోరుగా సైకిల్ తొక్కుతుంటే, ఆమె మెడలోని బంగారు హారం అటూ ఇటూ ఊగుతోంది. అలా ఊగుతూ ఊగుతూ అది ఊడి టప్‌మని కింద పడిపోయింది.

అది గమనించిన కోతి "అక్కా.....అక్కా" అంటూ కేకలు పెట్టింది.

"ఏంటి పిలిచావ్?" అన్న మాటలు విని పించి తల పక్కకు తిప్పి చూసింది కోతి.

అక్కడ ఒక ఉడుత నిలబడి వుంది.

"నేను నిన్ను పిలవలేదు." చెప్పింది కోతి.

"అక్కా..అక్కా అంటూ కేకలు పెట్టావుగా మరి" అడిగింది ఉడుత తన కుచ్చుతోకను ఊపుకుంటూ.

కోతి ఓ వెర్రి నవ్వు నవ్వి "నువ్వు నాకు అక్కవా? చాల్లే సంబడం!" అనేసి గబగబా రహదారి వైపు అడుగులేసింది.

కింద పడున్న హారాన్ని అందుకుని, చకచకా పరుగులు తీస్తూ సైకిల్‌ని చేరుకుంది.

ఒకే ఒక్క గెంతులో సైకిల్‌కు ఎదురుగా వచ్చి నిలబడింది.

పాప టక్కున సైకిల్‌ని ఆపి... కోతికేసి వింతగా చూడసాగింది.

కోతి తాపీగా "అక్కా! నీ మెడలో హారం ఉందా?" అని అడిగింది.

పాప తన మెడను తడుముకుని చూస్తే హారం లేదు.

"అయ్యో!... నా హారం ఏదీ?" అంటూ కంగారుగా అరిచింది.

కోతి నవ్వుతూ– "అక్కా! నే తెస్తా, చూడు!" అంది.

"నువ్వా? నువ్వెలా తెస్తావ్?" నమ్మలేనట్టు చూస్తూ అడిగింది పాప.

కోతి తన చేతిని ఊపుతూ– 'అబ్రకదబ్రా' అంటూ మూడుసార్లు ఉచ్చరించింది.

తరువాత చేతిని చాపితే అందులో తళతళ మని మెరుస్తూ బంగారుహారం ఉంది.

పాప ఆశ్చర్యానికి అంతే లేదు.


"నీకు ఇంద్రజాలం వచ్చా?" అని అడిగింది.

కోతి తల అడ్డంగా ఊపుతూ– "నాకు ఇంద్ర జాలం రాదు, చంద్రజాలం రాదు! ఎవరైనా ఏదైనా పోగొట్టుకుంటే దాన్ని తెచ్చి వారికి వ్వడం తెలుసు!" అని హారాన్ని పాపకు ఇచ్చేసి, జరిగిన విషయం చెప్పింది.

పాప సంతోషంగా హారాన్ని మెడలో వేసు కుని– "తమ్ముడూ! నువ్వెంత మంచోడివో! పోయిన నా విలువైన హారాన్ని తెచ్చిచ్చావు. సరే, నిన్ను మా ఇంటికి తీసుకెళతా. కాస్సేపు హాయిగా ఆడుకుందాం." అంది.

"ఆడుకుందామా?! ఓ మనిషక్కా! నువ్వెంత మంచిదానివో..." అంది కోతి ఆనందంగా గెంతుతూ.

"ఏంటీ! మనిషక్కా? అదేం పిలుపు?..." చిరాగ్గా ముఖం పెట్టింది పాప.



కోతి తెల్లబోయి చూస్తూ "నువ్వు మనిషివి కదా అని అలా పిలిచా!" అని చెప్పింది.

"అలా పిలవకు! నాకు నచ్చలా! ఎంచక్కా 'అక్కా' అని పిలువు లేదా... 'గీతక్కా' అని పిలువు. నా పేరు గీత!" చెప్పింది పాప.

కోతి వినయంగా తలూపింది.

"సరే... వచ్చి నా వెనకాల కూర్చో. బయ ల్దేరదాం." అంది గీత.

కోతి చటుక్కున సైకిల్ పైకి గెంతి, ఆమె వెనకాల కూర్చుని– "అక్కా! ఓ గీతక్కా! నా మంచక్కా! ఆడుకుందాం ఎంచక్కా!" అంటూ హుషారుగా పాడసాగింది.

గీత ముసిముసిగా నవ్వుకుంటూ సైకిల్ తొక్కసాగింది.

కొంతదూరం వెళ్ళగానే ఒక ఊరు వచ్చింది.

"తమ్ముడూ! ఇదే మా ఊరు రామాపురం. మా ఊరి మొదట్లో... అన్నీ దుకాణాలే ఉంటాయి. అదిగో, ఆ చివర్లో మా నాన్నగారి పచారీ సరుకుల దుకాణం ఉంది." చెప్పింది గీత.

కోతి ఆ దుకాణాలకేసి వింతగా చూస్తూ...

"ఇంతకీ మీ ఇల్లెక్కడ?" అని అడిగింది.

గీత ఒక వీధిలోకి సైకిల్‌ని పోనిస్తూ "అదిగో ఆ నేరేడు చెట్టు ఉన్న డాబా ఇల్లే మా ఇల్లు." అని చెప్పింది.

ఇంటికి చేరగానే, పెరట్లో సైకిల్‌ని ఆపి

"అమ్మా! ఎవరొచ్చారో చూడు..." అంటూ గట్టిగా అరిచింది గీత.

గీత వాళ్ళ అమ్మ అన్నపూర్ణ ఇంట్లోంచి బయటకు వచ్చి–

"ఎవరమ్మా వచ్చిందీ? ఎవరూ లేరుగా..." అంది చుట్టూ పరికించి చూస్తూ.

గీత తన వెనక చూస్తే కోతి కనిపించలేదు.

దాంతో కంగారుగా సైకిల్ దిగి, అమ్మను చుట్టేసుకుంది.

"నాతోపాటు కోతి తమ్ముణ్ణి తీసుకొచ్చా నమ్మా! వాడెంతో మంచోడు! నా మెళ్ళో హారం పోతే, వాడే తీసుకొచ్చి ఇచ్చాడు. ఆడుకుందా మని వాణ్ని నా వెనకే కూర్చోబెట్టుకుని తీసు కొచ్చా. పాపం! ఏమైపోయాడో ఏంటో..." అంది ఎంతో బాధగా.

"అక్కా! నేనిక్కడా!" అన్న మాటలు విని పించి టక్కున తలెత్తి చూసింది గీత.

నేరేడు చెట్టుపై కూర్చుని, తాపీగా నేరేడు పళ్ళను తింటోంది కోతి.

గీత హాయిగా నిట్టూర్చి–


"ఒరేయ్ తమ్ముడూ! కిందకు దిగి రా. మా అమ్మను....అంటే మీ పెద్దమ్మను పరిచయం చేస్తా!" అంది.

కోతి చెట్టుపై నుంచి చటుక్కున కిందకు దూకింది.

అన్నపూర్ణ గారి వద్దకు వెళ్లి "పెద్దమ్మా నమస్తే!" అంటూ చేతులు జోడించింది.

అన్నపూర్ణ తెగ మురిసిపోతూ "ఆహా! ఏమి వినయం!" అంది.

గీత పొంగిపోతూ– "చూసావా అమ్మా! నా కోతి తమ్ముడు ఎంత మంచోడో!" అంది.






పిల్లలూ... ఈ కింది వాక్యంలోని తారుమారైనా పదాలను సరి చేస్తే, రెండు వాక్యాలు వస్తాయి... ఒకటి జనరల్ నాలెడ్జికి సంబంధించిన వాక్యం, రెండవది సూక్తి! ఇక మీ మెదడుకి పదును పెట్టి, ఆ రెండు వాక్యాలను కనిపెట్టండి!

**క్లూ:** 1వ వాక్యం **9** పదాలు ✦ 2వ వాక్యం **6** పదాలు

తెలుగు | సజ్జనుడి | మరో | గుణాలు | భాషకు

పరిమళంగా | ఇటాలియన్ | అన్ని | పేరు | ఆఫ్ | ది

దిశలకి | గల | ఈస్ట్ | వ్యాపిస్తాయి

సమాధానం: **1.**తెలుగు భాషకు గల మరో పేరు ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్.
**2.**సజ్జనుడి గుణాలు పరిమళంగా అన్ని దిశలకీ వ్యాపిస్తాయి.

"ఏంటీ....కోతి తమ్ముడా? అదేం పిలుపు?" అంటూ అన్నపూర్ణ కొరకొరా చూసింది.

గీత బుర్ర గోక్కుంటూ "ఏమని పిలవాలి మరి?" అంది.

"ఏమని పిలవాలంటే...'అంజి' అని పిలువు లేదా 'అంజి తమ్ముడూ' అని పిలువు."

గీత వెంటనే ఆంజనేయస్వామి వారిని తన మనసులో తలచుకుని– "సరే, అమ్మా! అలాగే పిలుస్తా" అంది.

అన్నపూర్ణ వాళ్ళ వంక గోముగా చూస్తూ "ఇద్దరూ ఆడుకుంటూ ఉండండి. ఈలోపు కమ్మని రొట్టెలు చేసి పెడతా." అంటూ వంట గదిలోకి వెళ్లింది.

గీత అంజిని తన గదిలోకి తీసుకెళ్లింది.

తన ఆటబొమ్మలన్నీ తెచ్చి "అంజీ, వీటితో ఆడుకుందాం!" అంది. కోతి కొన్ని ఆట బొమ్మలను అందుకుని, వాటిని తన నెత్తిమీద పోసుకో సాగింది. అవి టపటపమని కింద పడుతుంటే, పడీ పడీ నవ్వసాగింది.

గీత బిత్తరపోయి– "అంజీ! ఆడుకుందామని బొమ్మలు తెస్తే, ఇలా చేస్తున్నావేంట్రా?" అంది.

కోతి కిసుక్కున నవ్వుతూ–

"ఆటైనా.....పాటైనా ఇలాగే ఉండాలక్కా! మనకు నచ్చినట్టు ఆడుకోవాలి. మనకు వచ్చినట్టు పాడుకోవాలి." అంది.

"అబ్బో! మాటలు బాగానే నేర్చావే! గొప్పోడివే!" అంది గీత నవ్వుకుంటూ.

కోతి మురిసిపోతూ– "ఇవన్నీ మా తాత వద్ద నేర్చుకున్నా." అంది.

"సరే, ఆటలొద్దు గాని, బొమ్మలు ఎలా గీయాలో నేర్పిస్తా." అంటూ ఒక పుస్తకం, పెన్సిలు అందుకుంది గీత.

"ఆఁ! నేర్చుకోవడం అంటే గుర్తొచ్చింది. అలా పెద్దమ్మ దగ్గరకు వెళ్ళొస్తానక్కా!" అంటూ వంటగది వైపు అడుగులేసింది కోతి.

అక్కడ అన్నపూర్ణ గోధుమపిండిలో నీరు పోసి, ముద్దగా చేసి, దాన్ని పిసుకుతోంది. అలికిడి విని చూస్తే, నేలమీద బుద్ధిగా కూర్చుని తన వంకే చూస్తూ, కోతి కనిపించింది.

"ఏరా అంజీ! అక్కతో ఆడుకోకుండా ఇలా వచ్చావేమి?" అడిగింది అన్నపూర్ణ.

కోతి చేతులు కట్టుకుని "రొట్టెలు చేయడం నేర్చుకుందామని నీవద్దకు వచ్చా, పెద్దమ్మా! ఇపుడు నువ్వు నాకు గురువువి, నేను నీకు శిష్యుడిని." చెప్పింది వినయంగా. **(సశేషం)**

**పిల్లలూ! సురేష్ మామయ్య అందించిన ' విచిత్ర విందు ' నవల ఈ నెల భాగం చదివేశారు కదా!**
**వెరీగుడ్ ! ఆయన మీకోసం 'బాలల కథల పుస్తకాలు' మరియు 'స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు' రచించారు.**




**ఈ పుస్తకాలు మీకు www.amazon.in లో, www. flipkart.com లో & ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లలోని ప్రముఖ బుక్ షాప్‌లలో కూడా లభిస్తాయి.**

**ప్రచురణ: నవరత్న బుక్‌హౌస్, రహిమాన్ స్ట్రీట్, అరండల్ పేట, విజయవాడ-2**
**ఫోన్: 0866-2432813, 9848082432**

# 2021
# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ మహోత్సవం



**క**రోనా కన్నెర్ర చేస్తూ... అందరినీ భయాందోళనకు గురిజేస్తున్న వేళ... అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ... ఇది మా పండుగ... మన పండుగ అని కార్టూనిస్టులు, కార్టూన్ ఇష్టులు ఈ నవ్వుల పండుగకు తరలి వచ్చారు. ఇంటిల్లిపాదినీ నవ్వించే పని పెట్టుకున్న ఏకైక హాస్య మాస పత్రిక హాస్యానందం, సత్కాళా భారతి సంయుక్త నిర్వహణలో జులై, 11, సాయంత్రం, హైదరాబాద్, రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో 'తెలుగు కార్టూనిస్ట్‌ల డే' వైభవోపేతంగా జరిగింది. తెలంగాణ సలహాదారు, రిటైర్డ్ ఐ.ఏ.యస్., సౌజన్యమూర్తి– **డా॥కె.వి.రమణ**గారి ఆశీస్సులతో, సత్కళాభారతి **శ్రీసత్యనారాయణ** గారి అండదండలతో నిర్వహించిన ఈ పండుగకు కార్టూన్ ఇష్టులు తెలంగాణ సాంస్కృతిక డైరెక్టర్ **శ్రీ మామిడి హరికృష్ణ** గారు, తన వాక్చాతుర్యంతో సభని ఆనందడోలికల్లో విహరింపజేసిన **శ్రీతనికెళ్ళభరణి**గారు, హుషారైన మాటలతో అలరించిన **శ్రీ జనార్ధన మహర్షి**గారు, కార్టూనిస్ట్‌లను ఎప్పుడూ ప్రేమించే **శ్రీశంకు**గారు, బాపురమణ అకాడమీ కార్యదర్శి **శ్రీ వి.సుబ్బరాజు**గారు ముఖ్య అతిధులుగా పాల్గొనగా... కార్టూనిస్టుల, కార్టూన్ ఇష్టుల, ఇష్టుడు– 'హాస్యానందం' రాము నిర్వహణా దక్షతతో, ఫుల్‌పిల్లర్ 'బ్నిం'గారి సమన్వయంతో, బి.ఎస్.శర్మగారి సభ నిర్వహణతో ఈ తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం కన్నులపండుగగా జరిగింది.

**వివరాలు 28వ పేజీలో...**



✦ తలిశెట్టి రామారావు అవార్డు ✦ శేఖర్ పురస్కారం
✦ బాపురమణ పురస్కారం ✦ రాగతిపండరి పురస్కారం
✦ ముళ్లపూడి కథల పోటీ బహుమతి గ్రహీతలకు,
✦ సినీ కార్మికులు-కార్టూన్ పోటీబహుమతి గ్రహీతలకు,
✦ అన్నెపు సన్యాసిరావు స్మారక కార్టూన్ పోటీ బహుమతి గ్రహీతలకు అభినందనలు

ఈ కార్యక్రమాన్నిwww.hasyanandam.com లో వీక్షించవచ్చును.



తలిశెట్టి రామారావు అవార్డు-ద్వితీయ బహుమతి
శ్రీ వర్మగారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ బాచి గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ కృష్ణ గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ వడ్డేపల్లి వెంకటేష్ గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ రంగాచారి గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ అరుణ్ గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ సురేంద్ర గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
డా॥పూతేటి (నాగేంద్రప్రసాద్) గారికి



కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి
స్మారక కార్టూన్ పోటీలో మొదటి బహుమతి
శ్రీ శ్రీనివాస్(శ్రీ) గారికి



కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి
స్మారక కార్టూన్ పోటీలో రెండవ బహుమతి
శ్రీ ప్రభాకర్ గారికి



కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి
స్మారక కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీపులిపాక గారికి



కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి
స్మారక కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీబాలకృష్ణ గారికి



శ్రీ అన్నెపు సన్యాసిరావు స్మారక
కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీబండిరవీందర్ గారికి



బాపురమణ పురస్కారం-2021
శ్రీ లేపాక్షి గారికి



శేఖర్ అవార్డు-2021
శ్రీ ప్రభాకర్ గారికి



రాగతి పండరి పురస్కారం-2021
శ్రీమతి రమాగారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ ప్రేమ్ గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ ప్రసిద్ధ గారికి



తలిశెట్టి రామారావు విశిష్ట బహుమతి
శ్రీ శ్రీనివాస్(శ్రీ) గారికి



'ముళ్లపూడి'కథల పోటీలో బహుమతి గ్రహీత
శ్రీ వల్లమన్నాటి గంగాధర్ గారు



'ముళ్లపూడి'కథల పోటీలో బహుమతి గ్రహీత
శ్రీ బుద్ధవరపు కామేశ్వరరావు గారు



'ముళ్లపూడి'కథల పోటీలో బహుమతి గ్రహీత
శ్రీ కె.వి.సూర్యనారాయణ (రామ్‌గోపాల్) గారు



కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి
స్మారక కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీ ఓనావ గారికి



కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి
స్మారక కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీ ప్రసిద్ధ గారికి



కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి
స్మారక కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీ వందన శ్రీనివాస్ గారికి



శ్రీ అన్నెపు సన్యాసిరావు స్మారక
కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీ వందన శ్రీనివాస్ గారికి



శ్రీ అన్నెపు సన్యాసిరావు స్మారక
కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీఅత్తలూరి గారికి



శ్రీ అన్నెపు సన్యాసిరావు స్మారక
కార్టూన్ పోటీలో ప్రత్యేక బహుమతి
శ్రీ పుష్ప గారికి




**బహుమతి ప్రదానం**

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం 2021 సభలో తలిశెట్టి రామారావు అవార్డు, శేఖర్ పురస్కారం, బాపురమణ పురస్కారం, రాగతిపండరి పురస్కారం, ముళ్లపూడి కథల పోటీ బహుమతి గ్రహీతలకు, సినీ కార్మికులు–కార్టూన్ పోటీబహుమతి గ్రహీతలకు, అన్నెపు సన్యాసిరావు స్మారక కార్టూన్ పోటీ బహుమతి గ్రహీతలకు ప్రశంసాపత్రం, నగదు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అంద జేయబడింది.

**ఆవిష్కరణ**

బాపురమణ అకాడమీ ప్రచురణ రంగంలోకి అడుగు పెట్టి ప్రప్రథమంగా ప్రచురించిన 'మనం సరస్వతీ పుత్రులం' పుస్తకం ఆవిష్కరించబడింది.

**ఎవరేం చెప్పారు...**

స్వాగతోపన్యాసంలో హాస్యానందం సంపాదకులు– శ్రీపి.రాము మాట్లాడుతూ–10వ సంవత్సర తెలుగు కార్టూనిస్ట్ల దినోత్సవానికి అందరికీ ఆహ్వానం పలికారు.

"ఈ సభ ఇంత వైభవంగా జరగడానికి ముఖ్య కారకులు– డా॥ రమణాచారిగారికి శిరస్సువంచి నమస్కరిస్తున్నాను. ఎన్ని పనులున్న కార్టూనిస్టులపై ప్రేమతో విచ్చేసిన తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ శ్రీ మామిడి హరికృష్ణగారికి, శ్రీ తనికెళ్ల భరణి గారికి, శ్రీజనర్ధన మహర్షిగారికి, బాపురమణ అకాడమీ కార్యదర్శి శ్రీసుబ్బరాజుగారికి, క్రోక్విల్ హాస్యప్రియ శ్రీశంకు గారికి, నమస్కరిస్తూ... ఆహ్వానం పలుకుతున్నాను.

ఇంతమంది ఆత్మీయులు హాజరయిన ఈ సభలో నేను ఏ పొరపాట్లు చేయకుండా చూడమని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను.

హాస్యానందం ప్రతియేట కార్టూన్ ఇష్టుల సహకారంతో లక్షా ముప్పైవేల రూపాయల నగదు బహుమతి కార్టూనిస్టులకు ఇచ్చి ప్రోత్సాహిస్తోంద"ని చెప్తూ అందరి పేర్లు హర్షాధ్వానాల మధ్య ప్రకటించారు.

✦ **డా॥ కె.వి.రమణ...**

మాటలు చెప్పటం ఎన్నైనా చెప్పవచ్చు. కాని ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలంటే దానికి కావలసిన ఆచరణ సాధ్యమైన రూట్





మ్యాప్‌ని తయారుచేసుకోవటం, దాన్ని పాటించటం, పరిస్థితులను అర్థం చేసుకొని ఇంతమంది ఆత్మీయులను ఒకచోట చేర్చుకోవటం వారికందరికీ ప్రైజ్‌లు ఇవ్వటం...ఒక సహృదయంతో చేస్తున్న పని ఇది. ఇంతమంది కార్టూనిస్టులకు కావలసిన ఆనందాన్ని పంచుతున్నందుకు... ముందుగా నేను చిన్నవాడైనా చిరంజీవి రాముకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

కార్టూనిస్టుల యొక్క దృక్పథం ఎలాంటిదంటే... వేలకొలది అక్షరాలతో వ్యాసాలు రాసిన దానికంటే ఒక గీతతో రసవత్తంగని ప్రవహింపజేస్తారు.

ఇప్పుడే శంకుగారు చెప్పారు- డిశంబర్16కి ఒక క్యాప్షన్‌లెస్ కార్టూన్ పోటీ హాస్యానందం ద్వారా నిర్వహించాలని. ఇది మరొక నది ఈ మహానదిలో కలిసినట్లుగా ఉంది.

పది ఏళ్ళుగా మనం కలుసుకొంటున్నాం. పదేళ్ళు కాదు హాస్యానందం ఉన్నంతవరకు, రాము ఉన్నంతవరకూ మనందరం ఇలాగే కలుసుకోవాలని నా ప్రగాఢమైన ఆకాంక్ష.

✦ **శ్రీమామిడి హరికృష్ణ...**

ఈ మధ్యకాలంలో సభలో ఇంతమందిని చూడటం చాలా ఆనందంగా ఉంది. నా దృష్టిలో ఈ శతాబ్దపు కార్టూనిస్ట్ 'కరోనా'! ఎంత నవ్వించింది మనల్ని... భూగోళం మీద ఉన్న 850 కోట్ల జనాల్ని క్యారెక్టర్లని చేసి, వాళ్ళందరికీ మాస్క్‌లు తొడిగించి... వారందరిలో హావభావాలు కనిపించకుండా చేసింది... ఇంతకంటే పెద్ద కార్టూన్ ఏముంటుంది?

✦ **శ్రీ తనికెళ్ల భరణి...**

కార్టూనిస్టులు టీం ఆఫ్ ది సొసైటీ. మీరు సమాజానికి ఒక విషయం చెప్పాలంటే ఒక కార్టూన్ ద్వారా చెప్పే మీరు ఒకొక్కరు ఒక వెయ్యిమందితో సమానం!

ఈవేళ తలిశెట్టి రామారావుగారి పునర్జన్మ! ఇవాళ ఆయన బ్రతికి ఉన్నారంటే హాస్యానందమే కారణం! ప్రతి సంవత్సరం ఇలా ఉత్సవంలా చేసుకోవటం సామాన్యమైన విషయం కాదు... సో వారిని పునర్జీవితులను చేస్తున్న సంస్థలకి, దాని వెనుకున్న కార్యవర్గ సభ్యులకి, రాముకి అభినందనలు.

హాస్యానందం పత్రిక పెట్టి దాంతోటే నీ జీవితం అని భగవంతుడు రాము గురించి రాసేసినట్టున్నాడు.

కొంతమంది కారణ జన్ములుంటారు. వాళ్ళద్వారా దీనికి కీర్తి, దీని ద్వారా ఆయనకి కీర్తి అలా వస్తూ ఉంటుంది.

హాస్యానందానికి వటవృక్షం లాంటి మా రమణాచారిగారికి నమస్కారం.




'మనం సరస్వతీ పుత్రులం' పుస్తకావిష్కరణ

✦ **శ్రీజనార్ధన మహర్షి...**

ముందుగా నేను రాముగారికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. లాక్ డౌన్ పీరియడ్‌లో నాకు పని కల్పించినవారు రాముగారు. నన్ను జడ్జ్ చేయమని సుమారు 400 కార్టూన్లు పంపించారాయన. రెండు రోజుల్లో కావాలన్నారు. నేను వారం రోజులైన చేయలేదు. ఎందుకంటే ఉన్నది ఒక్కటే పని కొన్ని రోజులు చెయ్యనివ్వండి అన్నాను... చాలా ఆనందం పొందాను. ఆ కార్టూన్లన్ని చూశాక... అదృష్టవశాత్తు వీరిలో చాలామంది కార్టూనిస్టులు సినిమాల్లోకి రాకపోబట్టే మేం బతికిపోయాం! అనుకున్నాను. ఇది ఉన్నంత కాలం, నేను ఉన్నంత కాలం ఈ సభకి వస్తూనే ఉంటానని... రమణాచారిగారి ముందు శిరస్సు వంచి చెప్తున్నాను.

✦ **శ్రీశంకు...**

ఏదో సభకి వచ్చినట్లు కాక నా కుటుంబ సభ్యుల్ని కలుసుకోవటానికి వచ్చినట్లుంది.

నా పుట్టినరోజు డిశంబర్,16 సందర్భంగా నేను క్యాప్షన్‌లెస్ కార్టూన్ పోటీ హాస్యానందంతో కలిసి నిర్వహించాలని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

✦ **శ్రీసుబ్బరాజు...**

బాపురమణ అకాడమీ ప్రచురించిన మొదటి పుస్తకం 'మనం సరస్వతీ పుత్రులం'.

ఒక కొత్త రంగంలోకి అడుగుపెట్టి ఈ పుస్తకాన్ని ఈ సభలో ఆవిష్కరించటం చాలా ఆనందంగా ఉంది... ఇకముందు కార్టూనిస్టుల పుస్తకాల ప్రచురణకి కూడా ఆర్థిక సహాయం చేస్తానని తెలియజేస్తున్నాను.

సభకి ముందు... అల్పాహారం, కూల్‌డ్రింక్ ప్యాకెట్లను హాస్యానందం వారు అందించారు.

## మనోహర కథలు

# పెళ్లిచూపులు

గాంధీ

**ఆ**ఫీసు క్యాంటీన్ దగ్గర టీ తాగుతున్న రాంబాబు దగ్గరికి ప్యూన్ నారాయణ వచ్చి–

“ఏం సార్! పిలిచార్ట, ఏమైనా పనుందా?” అన్నాడు.

“అకౌంట్ సెక్షన్‌లో వున్న సురేష్‌కు మీ ఊళ్ళో ఎవరిదో పెళ్లి సంబంధం గురించి చెబుతున్నావే...” అన్నాడు రాంబాబు తాగేసిన టీ కప్పు పక్కన పెడుతూ.

“ఔన్సార్!... కానీ ఆ సారుకు మేనరికం వుందట, వద్దన్నాడు.” చెప్పాడు నారాయణ.

“అమ్మాయి వాళ్లది మంచి ఫ్యామిలీయేనా?” సిగరెట్ వెలిగించుకుంటూ అడిగాడు రాంబాబు.

“చాలా మంచి ఫ్యామిలీ సార్! ఈ మధ్య బిజినెస్‌లో నష్టాలొచ్చి చితికిపోయారు గానీ ఒకప్పుడు బాగా బతికినవాళ్ళే.” అన్నాడు నారాయణ.

“అమ్మాయి బావుంటుందా?”

“చాలా బావుంటుంది సార్.... పైగా మంచి అమ్మాయి.”

“మరైతే నేను వచ్చి చూడనా?”

“తప్పకుండా సార్! కాకపోతే వాళ్ళు పెద్దగా కట్నం ఇచ్చుకోలేరు.” అన్నాడు నారాయణ.

“నాకు కట్నం అక్కర్లేదు గానీ అమ్మాయి బావుంటే చాలు. ఈ ఆదివారమే పెళ్లిచూపుల కెళ్దాం. ఆ అమ్మాయి పెద్దలతో మాట్లాడి వాళ్ళ ఊరు వెళ్ళడానికి కారు అరేంజ్ చేసుకో.” అంటూ సిగరెట్ పీకను విసిరేసాడు రాంబాబు.

“సరే.” అని ఆనందంగా వెళ్లిపోయాడు నారాయణ.


నిజానికి రాంబాబుకీ మేనరికం వుంది. వచ్చే సంవత్సరమే తన మరదల్ని పెళ్ళి చేసుకోబోతున్నాడు. రోజూ మెస్సు భోజనం తిని తినీ బోరు కొట్టింది. పెళ్లిచూపులకెళితే మంచి భోజనం తినొచ్చన్న దురాశ. పైగా కార్లో పల్లెటూరుకి వెళితే హాలీడే ఎంజాయ్ చేసినట్టు వుంటుందని ఈ పెళ్లిచూపులు ప్లాన్ చేసాడు. అంతే!

✦ ✦ ✦

ఆదివారం పొద్దున్నే ట్రావెల్స్ నుంచి కారు తీసుకొచ్చాడు నారాయణ. అప్పటికే రాంబాబు కొత్త పెళ్ళికొడుకులా తయారై వున్నాడు.

కొత్త షర్టు, కొత్త ప్యాంటు, రెండువేలు పెట్టి కొన్న లెదర్ చెప్పులు, బంగారంలా మెరిసిపోతున్న రిస్ట్‌వాచీతో రాంబాబు కళకళలాడిపోతున్నాడు.

మధ్యాహ్నం ఒంటిగంటకు పెళ్లికూతురి ఇంటికి చేరుకున్నారు రాంబాబు, నారాయణ.



“పెళ్ళిచూపులకు వచ్చినవాళ్ళకు ఇంటి భోజనం పెట్టం! ఇది మా సెంటిమెంట్. అందుకే ఇంట్లో వండకుండా హోటల్ నుంచి పార్శిల్ తెప్పించాం.” అని పెళ్లికూతురి అమ్మ సంజాయిషీ చెప్తూ అన్నం వడ్డించింది.

రామేశ్వరం వెళ్లినా శనేశ్వరం వదలదన్నట్టు రాంబాబుకి ఇక్కడ కూడా హోటల్ పుడ్డే తినక తప్పలేదు.

తినడం అయ్యాక పెళ్లికూతుర్ని చూపించారు. తను కేవలం సరదాకు వచ్చాడన్న సంగతి వాళ్ళకు తెలీక, రాంబాబు ఇప్పుడే తమ అల్లుడైపోయినట్లు తెగ మర్యాదలు చేసారు అమ్మాయి తల్లిదండ్రులు.

సాయంత్రం బయల్దేరుతూ బయటకు వచ్చి చెప్పులు తొడుక్కోబోతూ అక్కడి దృశ్యాన్ని చూసి రాంబాబు గుండె బద్దలైంది. తను రెండువేలు పెట్టి కొన్న లెదర్ చెప్పులు తునాతునకలై వున్నాయి.

“సారీ బాబూ! ఈ పని మా కుక్కే చేసుంటుంది. దానికి లెదర్ చెప్పులు కనిపిస్తే చాలు, ముక్కలు ముక్కలు చేసేస్తుంది.” అని పెళ్లికూతురి తండ్రి క్షమాపణ చెప్తున్న ధోరణిలో సెలవిచ్చాడు.

“నో ప్రాబ్లం!..” అని నవ్వుతూ తన బాధను మింగలేక కక్కలేక వట్టి కాళ్ళతోనే కార్లో ఎక్కి కూర్చున్నాడు రాంబాబు.

“అమ్మాయి నచ్చిందా సార్?” కారు ఊరు దాటిన తర్వాత అడిగాడు నారాయణ.




### కళా యోధుడు గాంధీ



**జీ**వితాన్ని ఆటలా చూసేవాడే బొమ్మలకు కూడా మాటలు రాయగలడు. అహింసావాది పేరు పెట్టుకున్నా... సమాజంలో హింసా మోసాలను తనదైన వ్యంగ్య, చతుర భరితమైన కార్టూన్లతో సంధిస్తూ, స్పందిస్తూ, ప్రజలను రంజింపజేస్తూ, ఆలోచింపజేసే కళా యోధుడు గాంధీ. చెదరని చిరునవ్వు అతని చిరునామా.

**–హర్షవర్ధన్, ప్రముఖ హాస్య నటులు**

ఉత్తి పుణ్యానికి రెండువేల రూపాయల చెప్పులు పోయాయన్న బాధలో వున్న రాంబాబు మౌనంగా వుండిపోయాడు.

“ఏం సార్ మీకు అమ్మాయి నచ్చలేదా?” అని మళ్లీ అడిగాడు నారాయణ.

“లేదు!” అనేసాడు రాంబాబు.

ఇంతలో దాబా వచ్చింది.

“సార్! ఇక్కడ మిరపకాయ బజ్జీలు బావుంటాయి, తిందామా?” అడిగాడు నారాయణ.

“సరే!” అన్నాడు రాంబాబు.

నారాయణ, కారు డ్రైవర్ చెరొక ప్లేటు మిరపకాయ బజ్జీలు తింటే, రాంబాబు సిగ్గు లేకుండా మూడు ప్లేట్లు తిని తను ఎక్కడ బిల్లు ఇవ్వాల్సి వస్తుందేమోనని తప్పించుకోవడానికి దాబా బయట టేబుల్ మీదున్న న్యూస్ పేపర్ చదువుతున్నట్టు నటించసాగాడు.

ఇంతలో నారాయణ బిల్లు ఇచ్చేసాడు.

ఇదంతా ఓరకంట గమనించిన రాంబాబు ఏమీ తెలీనట్టు పర్సు తీసి బిల్లు ఇవ్వబోయాడు.

“సార్! ఇచ్చేసాను.” అన్నాడు నారాయణ.

‘నువ్వెందుకు ఇచ్చావ్! నేను ఇచ్చేవాడ్నిగా’ అన్నట్టు ఎక్స్‌ప్రెషన్ ఇచ్చి పర్సు జేబులో పెట్టుకున్నాడు. కారు ఎక్కబోతూ సిగరెట్ కోసమని అక్కడే వున్న బడ్డీకొట్టు దగ్గరకు వెళ్లాడు రాంబాబు.

ఇంతలో ఒకడు రాంబాబు పక్కన పాన్ ఉమ్మాడు. అప్పుడే గాలి వీచడంతో ఆ ఉమ్ము కాస్తా వెళ్లి రాంబాబు కాలి మీద పడింది.

ఖరీదైన తన చెప్పులు కుక్క తినేసిందన్న బాధలో వున్న రాంబాబు ఆ పాన్ ఉమ్మినవాడి చెంప మీద కొట్టాడు.

“ఎవడ్రా నువ్వు! నా ఏరియాకొచ్చి నన్నే కొడతావా?” అని రాంబాబు డొక్కలో తన్నాడు వాడు.

దాంతో రాంబాబు విసురుగా వెళ్లి ఓ ఐరన్ గేటుకు గుద్దుకున్నాడు. చేతికున్న వాచీ పగిలి, దానిలో వున్న పార్ట్స్ అన్నీ రాలి కింద పడిపోయాయి.

అతడి కోపం నషాళానికి ఎక్కింది. కింద పడిన రాంబాబు లేచి అక్కడున్న కర్ర తీసుకుని వాడి తల మీద కొట్టాడు.

వాడు బాగా తాగి వున్నాడేమో ఆ దెబ్బను లెక్క చేయకుండా రాంబాబు మీద పడి షర్టు బరబరా చించేసి కింద పడేసి మూతిమీద కొట్టసాగాడు.

ఇంతలో అందరూ కల్పించుకుని గొడవకు ఫుల్‌స్టాప్ పెట్టారు.

చెప్పుల్లేని కాళ్ళు, చిరిగిన షర్టు, పగిలిన వాచీ, కనిపించని దెబ్బలతో మౌనంగా కారు ఎక్కి కూర్చున్నాడు రాంబాబు.

రాంబాబు పరిస్థితి చూసి నారాయణకు నవ్వు వస్తున్నా బలవంతంగా ఆపుకున్నాడు.

కారు తన రూం చేరేసరికి బాగా చీకటి పడింది. బతుకు జీవుడా అనుకుంటూ ఎవరూ చూడకుండా కారు దిగి తన రూంలోకి వెళ్ళి బెడ్‌మీద పడుకుని తనివితీరా ఏడ్చాడు.

పాన్ ఉమ్మినవాడు కొట్టిన దెబ్బలకు జ్వరం వచ్చి, వారం రోజులు ఆఫీసుకు లీవ్ పెట్టి రూంలోనే వుండి పోయాడు.

వారం తర్వాత ఆఫీసుకొచ్చాడు రాంబాబు.

క్యాంటీన్ దగ్గర టీ తాగుతున్న అతడి దగ్గరకు ఫ్యూన్ నారాయణ వచ్చి–

“సార్! మొన్న మనం పెళ్లిచూపులకెళ్ళిన అమ్మాయికి సంబంధం కుదిరిపోయింది. ఇదివరకు ఓ అబ్బాయి ఈ అమ్మాయిని చూడటానికొచ్చి అమ్మాయి నచ్చింది గానీ కట్నం ఎక్కువ కావాలని అడిగాడట. దాంతో వీళ్ళు ఆ సంబంధం వద్దనుకున్నారు. కానీ మొన్న మనం పెళ్ళి చూపులకు వచ్చి వెళ్ళినట్టు ఆ అబ్బాయికి తెలిసి, మన సంబంధం ఎక్కడ కుదిరిపోతుందోనని ఆ అబ్బాయి కట్నం కూడా వద్దని పెళ్లి చేసుకోడానికి ముందుకొచ్చాడు. మనం పెళ్ళి చూపులకు వెళ్ళటం వల్ల ఆ అమ్మాయికి మంచే జరిగింది.” సంతోషంగా చెప్పాడు నారాయణ.

అతనికి ఏం జవాబు చెప్పాలో తెలీక దేభ్యం మొఖం వేసుకుని చూస్తూ వుండిపోయాడు రాంబాబు.




### గొప్ప కార్టూనిస్ట్... మంచి రైటర్.

**గాం**ధీగారు డైరెక్టర్‌గా నాకు పరిచయం. బాపుగారి లక్షణాలు గాంధీగారిలో చాలా వున్నాయి. నా అదృష్టం నేను బాపూగారితో వర్క్ చేశాను... గాంధీగారితో వర్క్ చేశాను. బాపూగారి లాగే గాంధీగారు కూడా మితభాషి. స్టోరీ బోర్డ్‌తో పర్ఫెక్ట్ షాట్ డివిజన్ చేసుకుని సెట్స్‌కి వస్తారు. డెడికేటెడ్‌గా పని చేస్తారు. ఇంకా గొప్ప కార్టూనిస్ట్, మంచి రైటర్. అందుకే మేము సీనియర్ బాపు, జూనియర్ బాపు అని అనుకునే వాళ్ళం. అలాంటి గాంధీగారు నాకు మంచి స్నేహితుడు అంటే గర్వంగా వుంటుంది. మా గాంధీగారు ఎన్నో శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



**–టీవీ, సినీ నటి పుష్ప**




# గాంధీయిజం



వర ముళ్లపూడి

**గాం**ధీగారితో నాకు మొదట పరిచయం బ్నిం గారి ద్వారా జరిగింది.

1992 లో శ్రీనాథ కవిసార్వభౌముడు షూటింగ్ అవుతుంటే నాచారం స్టూడియోకి ఆయన్ని తీసుకుని వచ్చారు బ్నింగారు.

ఆ రోజు నాకు బాగా గుర్తు... బ్లాక్ టీషర్టు వేసుకుని వచ్చాను.షూటింగ్‌లో నేను బాగా అరిచానుట. గాంధీగారు దూరం నుంచి చూసి వీడెవడ్రా గూండాగాడు అనుకున్నారని, గాంధీ గారే చాలాసార్లు చెప్పేవారు. అక్కడినుంచి మిస్టర్ పెళ్లాం సినిమాకి ఆయన పని చేస్తారు అని బ్నిం అంటే బాపుగారి దగ్గరకు వెళ్తే బాపు గారు హ్యాపీగా ఒప్పుకున్నారు.

అక్కడినించి మా ఫ్రెండ్‌షిప్ స్టార్టయ్యింది గాంధీగారితో.

నేను హైద్రాబాద్ దూరదర్శన్‌కి సింగిల్ ఎపిసోడ్ కోసం ట్రై చేస్తున్నప్పుడు, రామాంతపూర్ వెళ్ళడం ఇద్దరం. అక్కడికెళ్లి ఇవాళ కాదు రేపు రా... అని వాళ్ళు అనడం వెనక్కి వచ్చేసి బస్సెక్కి ఖైరతాబాద్‌లో దిగిపోయి, 5 6 కి.మీ కబుర్లు చెప్పుకుంటూ రోడ్ నెం.45 వచ్చేదాకా నడుచుకుంటూ వచ్చేవాళ్లం. టైము గడిచేది తెలిసేది కాదు. ఎందుకంటే గాంధీగారిలో వుండే సింప్లిసిటీ, ఆయన సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఇవన్నీ.

మా ఇద్దరికీ వున్న కామన్ పిచ్చి ఏంటంటే బాపుగారు, రమణగారు. వాళ్ళ గురించి ఎన్నో విషయాలు చెప్పుకుంటూ, కబుర్లు చెప్పుకుంటూ ఆయన కార్టూన్ల గురించి చెప్పేవారు, ఆయన సరదాగా రాస్తున్న చిన్న చిన్న షార్ట్ స్టోరీస్ గురించి సరదాగా చేస్తున్న పనుల గురించి ఇలా రకరకాలుగా జోకులు చెప్పుకుంటూ నడుచుకుంటూ వచ్చేవాళ్ళం.

గాంధీ గారిలో ఇంకొక అద్భుతమైన కోణం ఏంటంటే... అద్భుతం అని ఎందుకంటున్నానంటే ఆ Kind of quality ఇంక ఎవరిలో చూడలేదు. అదేంటంటే ఏ టాపిక్ అయినా మాట్లాడాలి. మార్కెట్లో సరుకులు కొనడం దగ్గరనుండి అక్కడ అమెరికాలో, చైనాలో, జపాన్‌లో ఎక్కడైనా పైకెగిరిన శాటిలైట్ దాకా ఏదైనా చెప్పండి. దాంట్లోంచి ఒక బూతార్థం తీసుకురాగలడాయన.

అందుకని ఆయనకి స్పెషల్‌గా ట్రిపుల్ ఎక్స్ అని పేరు పెట్టుకున్నాం. ఆయన చిన్నగా



నవ్వుతాడు గాని మనం మాత్రం పగలబడి నవ్వుతాం.

నా ఫోన్‌లో ఆయన పేరు ట్రిపుల్ ఎక్స్.

ఆయన సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఎంత బావుంటుందంటే బాపుగారికి, నాకు దాదాపు చాలా దగ్గర పోలికలు ఉన్నాయి... అంటూ వుంటారు... ఏంటా పోలికలూ ఆయనంత గొప్ప డైరెక్టరా అంటే కాదు... అది పక్కన పెడితే, ఆయనా డైరెక్టరే, నేనూ డైరెక్టరే. ఆయన డిసెంబరులో పుట్టారు, నేనూ డిసెంబరులో పుట్టాను. ఆయన కార్టూనిస్టే. నేనూ కార్టూనిస్టే. ఇలాంటి పోలికలు చెప్పి నవ్విస్తాడాయన. ఆయన చెప్తున్నప్పుడు వింటే ఇంకా బావుంటుందది.

గాంధీగారూ, నేను జన్మభూమిలో యాడ్స్ చేసేటప్పుడు రాఘవేంద్రరావుగారు, గాంధీగారికి ఎలక్ట్రానిక్ మీడియాలో జాబ్ ఇప్పించారు. ఆయన్ని కలవడానికి వెళ్లినప్పుడు చాలామందిని పరిచయం చేసారు. ఇప్పుడు టాప్‌లో వున్నవాళ్ళు అప్పటి అప్‌కమింగ్ వాళ్ళని పరిచయం చేసినవారు గాంధీగారే. వాళ్లు ఎవరంటే రాజమౌళి, ఏలేటి చంద్రశేఖర్ లాంటివాళ్లు.

రోజుకి ఐదారు సార్లైనా ఇప్పటికీ ఫోన్‌లో మాట్లాడుకుంటాం. కలవడం కుదరకపోతే. సాధారణంగా ఏమీ ఇంపార్టెంట్ టాపిక్స్ లేకపోతే ఊరికే కబుర్లు చెప్పుకుంటాం కాసేపు. అంత క్లోజయిపోయాం మేమిద్దరం. దాదాపు 30 సంవత్సరాలుగా దాదాపు అదే ఫ్రెండ్‌షిప్. ఇండియాలో సత్యజిత్ రే గారు, తర్వాత బాపూగారు, తర్వాత గాంధీగారు నాకు తెలిసి డైరెక్టరే స్టోరీ బోర్డు వేసుకోవడమనేది. నాకు కూడా చాలా యాడ్స్‌కి చాలా స్టోరీ బోర్డు వేసి పెట్టేవారాయన.

నేను జన్మభూమి యాడ్స్ చేసేటప్పుడు కొత్తలో హైదరాబాద్ వచ్చినప్పుడు బ్నింగారి ఇంట్లోనే ఉండనిచ్చారు.

బ్నింగారు, నేను, గాంధీగారు ముగ్గురం అక్కడే వుండేవాళ్ళం.

అవసరం వున్నా లేకపోయినా నేను పిలిచిన వెంటనే వచ్చి నాకు సపోర్ట్‌గా వుండే మనిషి గాంధీగారు. ప్రతిరోజూ నాకు ఏం కావాలన్నా గాంధీగారే చేసి పెడుతూండేవారు.

అప్పట్లో గాంధీగారు మొదటిసారి డైరెక్టర్‌గా చేసిన 'రాగ్సాన్ గ్యాస్ యాడ్స్'కి నేను అసిస్టెంట్ డైరెక్టర్ని. దాంట్లో ఆయన పని వేగం చూసి థ్రిల్ అయిపోయా. అప్పట్నుంచి ఆయనది అదే వేగం...అదే పద్ధతి...

గాంధీమార్గం ఆదర్శవంతమైనదే!

## మనోహర కథలు

# అప్పు

గాంధీ

"రాజారావుగారు ఉన్నారాండీ?" అడిగాడు చలపతి మొహానికి చెమట తుడుచుకుంటూ.

"లేరండీ! ఏదో పని వుందని పొద్దున్నే పట్నం వెళ్ళారు." అంది రాజారావు ధర్మపత్ని శారదాంబ.

చలపతి కాసేపు ఆలోచించి వెనుదిరిగి పోతూ– "ఎప్పుడొస్తాన న్నాడండీ?" అని అడిగాడు.

"ఏమో తెలీదండి." ముక్తసరిగా సమాధానం చెప్పింది ఆమె.

అక్కడ్నుండి చలపతి వెళ్లిపోగానే శారదాంబ తలుపు మూసేసి బెడ్‌రూంలో మంచం కింద దాక్కుని వున్న రాజారావు దగ్గరకు వచ్చింది.

"వెళ్లిపోయాడా?" అని అడిగాడు.


"ఆc! బయట మీరు వదిలిన చెప్పులు చూసి మీరు ఇంట్లోనే ఉన్నట్టు పసిగట్టేస్తారనుకున్నా" అంది శారదాంబ.

"వాడికి ఆమాత్రం కుశాగ్రబుద్ధి వుంటే నాకు అప్పు ఇచ్చేవాడు కాదు!" అన్నాడు రాజారావు మంచంమీద పడుకుంటూ.

"అలా ఎన్నిసార్లు తిరుగుతాడో?" అంది శారదాంబ.

"ఈపాటికే బాగా విసిగి పోయి ఉంటాడు. మహా అయితే ఇంకో మూడు నాలుగు సార్లు తిరుగుతాడు. ఇలాగే నేను లేనని చెప్పిస్తే, నేనివ్వాల్సిన అప్పు మీద ఆశలు వదులు కుంటాడు" అన్నాడు రాజారావ్ సైకాలజీ తెల్సిన ప్రొఫెసర్లా.

అబద్ధాలు చెప్పి, బాధలు వున్నట్టు నటించి ఓ సందర్భంలో చలపతి దగ్గర్నుండి పదివేలు అప్పు తీసుకున్నాడు రాజారావ్.



వారం రోజుల్లో తిరిగి ఇస్తానన్న రాజారావ్ ఇప్పటికి రెండేళ్ళు అవుతున్నా చలపతి అప్పు తీర్చలేదు. ఫోన్ చేస్తే ఆన్సర్ చేయడు. వేరేవాళ్ళ ఫోన్ నుండి చేస్తే ఎక్కడో ఉన్నట్టు అబద్ధం చెప్పి ఇంటికి రాగానే ఇచ్చేస్తానని చెబుతాడు. ఇంటికొస్తే వుండి కూడా ఇంట్లో లేనట్టు భార్య చేత అబద్ధం చెప్పిస్తున్నాడు.

నిజంగా రాజారావ్ ప్రాబ్లమ్స్‌లో వుండుంటే చలపతి తన డబ్బు తిరిగివ్వమని అడిగేవాడు కాదు. కానీ, వాడి దగ్గర డబ్బు వుండీ కూడా ఇవ్వడం లేదని తెల్సి ఎలాగైనా రాజారావ్ దగ్గర్నుండి వసూలు చేయాలని డిసైడ్ చేసుకున్నాడు చలపతి.

✦ ✦ ✦

మరుసటి రోజు చలపతి, రాజారావ్ ఇంటికి వెళ్ళాడు.

"లేరండీ" ఊరు వెళ్లినట్టు చెప్పింది శారదాంబ.

"తాగడానికి కాస్త నీళ్ళు ఇస్తారాండీ?" అడిగాడు చలపతి. మంచినీళ్ళు తీసుకుని రావడానికి లోపలికెళ్ళింది శారదాంబ.

ఈలోగా ఇంటిలోపలికొచ్చి హాల్లో నిలబడ్డాడు చలపతి.

ఇంతలో నీళ్ళు తీసుకుని వచ్చిన శారదాంబతో "చాలాదూరం నుండి నడుచుకుంటూ వచ్చాను. కాసేపు కూర్చుని వెళ్తాను!" అని హాల్లో ఉన్న సోఫాలో కూర్చున్నాడు చలపతి.

శారదాంబ అడ్డు చెప్పలేక పోయింది. తర్వాత కిచెన్‌లో ఏదో పని చూసుకుని వచ్చేసరికి సోఫాలో పడుకుని ఆదమరిచి నిద్ర పోతు న్నాడు చలపతి.

ఇంతలో చిట్టీ వేసే కష్టమర్లు, పక్కింటి వాళ్ళు వచ్చి వెళ్లారు. చలపతిని నిద్ర లేపలేక, వీధి తలుపు వేసుకోలేక చాలా అవస్థపడింది శారదాంబ.

ఊరెళ్ళిన రాజారావు నాలుగోరోజు తిరిగొచ్చాడు.

"ఏవండీ ఆ చలపతికివ్వాల్సిన పది వేలు వెంటనే ఇచ్చేయండి" అంది శారదాంబ.

"ఏc...ఎందుకు ఇంటికి వచ్చి ఏమైనా గొడవ చేసాడా?"


"లేదు! రోజూ ఇంటికొచ్చి వెళు తున్నాడు. నాకు చాలా ఇబ్బం దిగా వుంది. మీ డబ్బు యావ మండినట్టే వుంది గానీ ముందు వాడి బాకీ తీర్చేయండి. లేకపోతే బావుండదు" అంటూ సీరియస్‌గా చెప్పింది.


ఆ రోజే చలపతి ఇంటికి వెళ్ళి అతని బాకీ డబ్బు మొత్తం పువ్వుల్లో పెట్టి ఇచ్చేసాడు రాజారావు.


# మాటల్లేక్...

కార్టూన్ ప్రక్రియలో కష్టతరమైన ప్రక్రియ 'క్యాప్షన్‌లెస్ కార్టూన్లు'.
మన కార్టూనిస్టుల 'క్యాప్షన్‌లెస్ కార్టూన్లు' ఇకనుండి ప్రతినెలా మీ కోసం ప్రత్యేకం!

నిర్వహణ: నాగిశెట్టి








# భార్య అంటే హక్కుగా కాక... ప్రేమగా చూస్తారు.



**శ్రీమతి ప్రశాంతి**




**గాం**ధీ గారి గురించి రాయాలంటే....

తను నాకు భర్త కంటే కూడా మంచి స్నేహితుడు. ఏ విషయం అయినా తనతో నేను నిస్సంకోచంగా మాట్లాడ గలను. తన నిర్ణయం చాలా కచ్చితంగా వుంటుంది. రొటీన్ లైఫ్‌లో కూడా చాలా నిబద్ధతగా వుంటారు. చాలా తక్కువగా మాట్లాడతారు.

ఏ విషయం అయినా విజ్ఞతతో విశ్లేషిస్తారు. ఏ విషయాన్ని నెగిటివ్‌గా ఆలోచించరు, తీసుకోరు. అన్ని మంచి లక్షణాలే కాదు. కోపం ఎక్కువ. తొందరగా మనుషులను నమ్మేస్తారు.

ఇక కార్టూన్ల విషయానికొస్తే తన కార్టూన్లంటే (especially wife మీద) నాకు చాలా ఇష్టం. చాలా స్పాంటేనియస్‌గా క్యాప్షన్ రాస్తారు. ఏవైనా కొంచెం తప్పు లున్నా చెబితే సరిచేస్తారు. తనకు ఇగో అస్సలు వుండదు.

ఏదైనా ఒక టాపిక్ మీద ఒక గంటలో మినిమమ్ 30, 40 ఐడియాలు చెప్పగలరు.



మా అమ్మాయి (ప్రణతి)కి కూడా వాళ్ళ నాన్నలాగే క్రియేటివిటీ, సెన్సాఫ్ హ్యూమర్ ఎక్కువ. తను ఇప్పుడిప్పుడే కార్టూన్లు వేస్తోంది.


ముళ్ళపూడి వెంకట రమణగారు చెప్పినట్లు ప్రతి వివాహబంధంలో ప్రేమ, నమ్మకం, గౌరవం వుండాలంటారు. అక్షరాల నా విషయంలో తను అలానే వుంటారు.

తనకు పెళ్లి చేసుకోమని సలహా యిచ్చింది కూడా రమణగారే. డైరెక్టర్ అయ్యాక చేసుకోవాలనుకున్నారట. కాని రమణగారు కష్టంలో వున్నప్పుడే చేసుకో, అప్పుడే వివాహ బంధం బాగుంటుంది అన్నారుట.

ఇక తనకు బాపుగారన్నా, రమణగారన్నా ఇష్టం, ప్రాణం. మా నిశ్చితార్థం రోజు కూడా రమణగారి గురించి, బాపు గారి గురించి రెండు గంటలు చెప్పారు. వారి సాహచర్యంలోనే తన వ్యక్తిత్వం మారిందని నాకనిపిస్తుంది. ఇక తను డైరెక్టర్ అయ్యాక వ్యక్తిగత జీవితాన్ని చాలావరకు వదులుకున్నారు. మొదట్లో చాలా బెంగ పడ్డాను. బ్నింగారు చాలావరకు తన గురించి చెప్పారు. ఒక విధంగా నేను, తను హ్యాపీగా వున్నామంటే బ్నింగారే కారణం. ఇక రానురాను అది తప్పదని తెలుసుకుని కష్టమైనా ఇష్టంగా అలవాటు చేసుకున్నాను. సినిమాలు చూడటంలో, కథలు రాసుకోవడంలో చాలా డెడికేటెడ్‌గా వుంటారు. రోజులో కనీసం 10 నుండి 12 గంటలు స్పెండ్ చేస్తారు.

నా మ్యారేజ్ లైఫ్‌లో నేను ఏరోజు తను సినిమారంగంలో వున్నా అపనమ్మకంగా గాని, అభద్రతా భావానికి గాని గురి కాలేదు. భార్య అంటే హక్కుగా కాక, ప్రేమగా చూస్తారు. తన పట్టుదల, వ్యక్తిత్వం, నిజాయితీ, మంచితనం, విశ్వసనీయత తనకు చాలామంది స్నేహితులను చేస్తుంది. మా అమ్మాయికి కూడా వీలయినప్పుడు ఇదే చెబుతుంటారు. "మన నడవడిక మంచిదైతే నడక గొప్పదవుతుంది" అని.

గాంధీగారు మహాత్ముడో, మహనీయుడో కాకపోవచ్చు కాని పరిచయమయిన ప్రతి ఒక్కరికీ మంచి మనిషిగా గుర్తుండిపోతారు.





# నెల నెలా నవ్వుల వెన్నెల




**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- వ్రతం
























మా ఆవిడేరాం.. భక్తి బాగా ఎకువ.. వ్రతాలూ
ఉపవాసాలూ విపరీతం అనుకో..!!
భగవాన్..


మీ ఆయన సోషల్ మీడియా వర్జిత వ్రతం చేసాడు
అందుకే మోక్షం ఇచ్చాను!!!



....ముద్దాయికి 20 గంటలు
మౌన వ్రత శిక్ష విధించడమైనది...
పెండేల


నిన్న మా ఇంట్లో జరుపుకున్న వ్రతం ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగినందుకు మళ్లీ అయిదు వ్రతాలు నోచుకుంటానని మొక్కుకుందట సార్ మా ఆవిడ... అందుకే మరో వారం రోజులు శెలవు కావాలి...
మేనేజర్
వి.బాలకృష్ణ..,


మా ఆవిడ "పర్యావరణ పరిరక్షణ వ్రతం" చేస్తుందిలే గురూ...
అందులో భాగంగా... తాంబూలాలిలా....


అన్యాయం, దగా. పెళ్లిచూపులలో నువ్వు
మౌనవ్రతంలో వున్నావని చెప్పి
మీ వాళ్లు మోసం చేసారు!!
క్షమించండి నేను మూగదాన్ని.
ప్రదికజ


పంతులుగారూ నేనో నిరుద్యోగిని. అర్జెంటుగా ఉద్యోగసాఫల్యవ్రతముంటే చెప్పగలరా?
siva prasad


మన ఒప్పందం ప్రకారం అన్ని పనులూ ఫిఫ్టీ-ఫిఫ్టీ.... కదా...! అందుకే నేను చేసే నోములు, వ్రతాలు నా వంతు.... ఉపవాసాలు చెయ్యడం మీ వంతు...!!
!!!
అయ్యప్ప

మనోహర కథలు


# సారీ... మై డియర్!

గాంధీ

"ఏవండీ.... సెవన్ అవుతోంది. లేచి రెడీ అవండి. బబ్లూను స్కూలు బస్సు దగ్గర దింపి వద్దురు" అంది ఆనంద్ భార్య వసుంధర.

ఆనంద్ మగతగా నిద్రలేచి "వసూ!... ఇంకాసేపు పడు కుంటాను. ఈ రోజు నువ్వే వదిలిపెట్టి రావా ప్లీజ్" అన్నాడు.

"నేనింకా స్నానం కూడా చేయలేదు. రోజూలాగే ఈ రోజూ కాస్త ఓపిక చేసుకుని దిగబెట్టి రండి" అని టీపాయ్ మీదున్న రిమోట్ కంట్రోల్ తీసుకుని టీవీ ఆన్ చేసింది.



భార్య మనస్తత్వం తెలిసిన ఆనంద్ ఇక తప్పదన్నట్టు లేచి వాష్ బేసిన్‌లో మొహం కడుక్కుని ఐదేళ్ళ బబ్లూని తీసుకుని బయల్దేరాడు.

ఆనంద్ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగి. రోజూ సాయంత్రం మూడింటికెళ్ళి రాత్రి ఏ రెండింటికో ఇంటికొస్తాడు.

వచ్చి నిద్రపోయేసరికి మూడు కూడా దాటిపోతుంది. ఆనంద్‌కు ఒక్కసారి నిద్రలేస్తే మళ్ళీ ఎంత గింజుకున్నా నిద్రరాదు. అంతేకాదు మధ్యాహ్నం నిద్రపోయే అలవాటు కూడా లేదు తనకి. దాంతో ఆనంద్‌కి సరైన నిద్ర లేకపోవడంతో రోజంతా అనీజీగా వుంటోంది.

వసుంధర రోజంతా టీవీకి అతుక్కుపోయి వుంటుంది. పైగా తను చేసే చిన్న పనిని కూడా భర్త గుర్తించాలని ఆరాటపడిపోతూ వుంటుంది.

బబ్లూని రోజూ స్కూల్ బస్సు దగ్గర వసుంధరే దిగబెట్టి రావచ్చు. ఆ బస్టాప్ కూడా ఓ ఫర్లాంగ్ దూరమే వుంటుంది.

ఎలాగైనా బబ్లూని బస్సు దగ్గర దింపే పనిని వసుంధర చేత చేయించాలని నిర్ణయించుకున్నాడు ఆనంద్. లేకపోతే తనకి సరైన నిద్ర వుండదన్న ఆలోచనలతో ఆఫీసుకు బయలుదేరాడు ఆనంద్.

✦ ✦ ✦

మరుసటి రోజు బబ్లూని బస్సు దగ్గర దిగబెట్టి ఆనంద్ కాస్త ఆలస్యంగా ఇంటికొచ్చాడు.

"ఏంటీ ఆలస్యం....బస్సు లేటుగా వచ్చిందా?" అంది టీవీలో ఏదో ప్రోగ్రాం చూస్తూ వసుంధర.

"లేదు!... నా క్లాస్‌మేట్ కల్పన అనే అమ్మాయి వాళ్ళ ఆయనకు ఇక్కడికే ట్రాన్స్‌ఫర్ అయిందట. మన కాలనీలోనే ఉంటున్నారు. వాళ్ళ అమ్మాయి కూడా మన బబ్లూగాడి స్కూలేనట. వాళ్ళ అమ్మాయిని బస్సు దగ్గర దింపడానికి వచ్చింది. చాలారోజుల తర్వాత కలిసాంగా... కాసేపు మాట్లాడి వచ్చేసరికి ఆలస్యమైంది." బ్రహ్మాస్త్రం లాంటి అబద్ధం చెప్పి కాజువల్‌గా పేపర్ తిరగేస్తూ వసుంధర మొహంలోని ఫీలింగ్స్ క్రీగంట అబ్జర్వ్ చేసాడు.

ఆమె మొహంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది.

ప్రతి ఆడవాళ్ళల్లో పిసరంతైనా అనుమానం వుంటుంది. కానీ వసుంధర విషయంలో మాత్రం అనుమానం పుష్కలంగా వుంది.

టీవీలో చూస్తున్న ప్రోగ్రాం మీద ఏకాగ్రత లేదు, ఏదో ఆలోచిస్తోంది. కాదు...కాదు... కల్పన వర్సెస్ ఆనంద్ గురించి ఆలోచిస్తోంది.

'వీళ్ళిద్దరినిలా గంటలు గంటలు మాట్లాడుకోనివ్వడం నా సంసారానికి ఏమంత మంచిది కాదు' తనలో తను అనుకుంది వసుంధర.

మరుసటి రోజు ఏడుగంటలైనా ఆనంద్‌ని నిద్ర లేపలేదు వసుంధర.

బబ్లూని వసుంధరే స్కూల్ బస్సు ఎక్కించింది.

ఇదంతా ఆనంద్ గమనించినా కూడా ఏమీ ఎరగనట్టు పడుక్కుని నిద్రపోతున్నట్టు నటించాడు.


ప్రతి దానికి అనుమానించే తన భార్య దగ్గర ఒక చిన్న అబద్ధం మంచి ప్రభావం చూపించింది.


ఇప్పుడు తను బజారు పనులు చూసుకుని, తీరిగ్గా ఆఫీసుకి వెళ్ళొచ్చు. లేదంటే రోజూ ఆఫీసుకి లేటయ్యి, బాస్ చేత చివాట్లు తినాల్సివస్తోంది.


వెళుతున్న భార్యను చూస్తూ...


'సారీ....మైడియర్!' స్వగతంగా అనుకున్నాడు ఆనంద్.


# మనోహరం



మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజు మన కంప్యూటర్ చెడిపోతే.. మనం సినిమాకు వెళ్లి హోటల్లో భోంచేసి వచ్చాం గుర్తుందండీ?
గాంధీ



ఇక ఏడుపు ఆపు- ఇది దొరికిన సిగరెట్.. కొన్నది కాదని చెప్తున్నాగా!
గాంధీ



నీ అప్పు ఎగ్గొట్టానని జగ్గూ గాడితో చెప్పి పంపానుగా.. మళ్లీ ఎందుకొచ్చావ్!
గాంధీ


బ్రహ్మచారిగానే వుండిపోతానని మొత్తుకున్నాను. అయినా వినకుండా తనతో నా పెళ్లి జరిపించావ్ మరి ఇప్పుడు అనుభవించు!
గాంధీ


నీ దగ్గర నేను అప్పు తీసుకున్నట్టు నాకసలు గుర్తేలేదు.. నీకెలా గుర్తుంది సాంబాబూ!
గాంధీ


నేనంటే మీ అమ్మకు అసలు పడదండి చూడండి.. ఆ ఫోటోలాగా కూడా వుండకుండా ఎక్కడికలా వెళ్లిపోయింది.
గాంధీ


నాకు తొందరగా విడాకులు వచ్చేట్టు చూడండి సార్.. లేకపోతే నేను మా ఆయనతో మళ్లీ కలిసిపోతానేమోనని టెన్షన్‌గా వుంది!
విడాకుల లాయర్
గాంధీ


నా భార్యకు నువ్వంటే ఎందుకో పడదట.. పాపం తనని ఇబ్బంది పెట్టేకంటే నువ్వు వృద్ధాశ్రమంలో చేరిపోవచ్చుగామమ్మా!
గాంధీ

మనోహర కథలు

# అప్పు టు ది పవరాఫ్ అప్పు!

గాంధీ

చలపతి ఓ స్కూలు బస్సుకు డ్రైవర్. ఇది నిన్నటి మాట. ఇప్పుడు ఆ స్కూలు బస్సుకు మాజీ డ్రైవర్ అయిపోయాడు.

కారణం ఏమిటంటే నిన్నటి రోజు తాగకుండా స్కూలుకు వెళ్లాడు. అంతే...దానితో ఇదివరకు రోజూ తాగి వచ్చేవాడని ఆ స్కూలు యాజమాన్యం పసిగట్టి ఉద్యోగంలోంచి పీకి పారేసారు.

డ్రైవింగ్ తప్ప మరో పని తెలీని చలపతి డ్రైవర్‌గా ఉద్యోగం కోసం అందర్నీ అడిగి చూసాడు. కానీ తనకున్న 'గుడ్‌విల్' మూలంగా అందరూ 'సారీ' అని చెప్పి పంపేసారు.

ఇలా ఉండగా కాలం తన క్యాలెండర్‌లో దాదాపు తొమ్మిది పేజీలు తిప్పేసింది. ఏ పని లేకుండా ఇంట్లోనే కూర్చుని ప్రతి నెలా అప్పులు చేయడం, ఆ డబ్బుతో సంసారాన్ని ఈదడం....ఇదే చలపతి నెలచర్య అయి పోయింది.


చలపతి భార్య అందరి ఆడవాళ్ళు ఒకేలా ఉండరని నిరూపించింది.

"ఏమండీ! మీరు తాగుడు మానేయండి. నెల నెలా ఇలా అప్పులు చేసుకుంటూ తింటూ పోతే ఎలా? ఎక్కడికైనా వెళ్లి ఏదో ఒక ఉద్యోగం వెతుక్కోండి" అని సతాయించే బాపతు కాదు. చలపతి ఇష్టమే తన ఇష్టంగా ఫీల్ అవుతూ భర్తంటే దేవుడితో సమానం అనే కాన్సెప్ట్‌తో కించిత్తు మాట కూడా నొప్పించే విధంగా మాట్లాడకుండా తన ప్రతిభను చాటుకుంటూ వుంది.

వన్ ఫైన్ మార్నింగ్ చలపతికి ఎందుకో తను చేసిన అప్పులు గుర్తుకొచ్చి భయం చుట్టుకుంది. అవి తీర్చలేనేమోనన్న ఆందోళన అతన్ని ఆవహించింది.

ఇక తను బతికి అప్పులోళ్ళ దగ్గర అవమానం పాలు కాకూడదని నిర్ణయించుకుని అందరూ పిరికి చర్య అనే ఆత్మహత్యే ఉత్తమ మార్గంగా భావించాడు. అనుకున్నదే తడవుగా వెళ్లి ఫెస్టిసైడ్స్ షాపులో ఎండ్రిన్ కొన్నాడు. ఇంటికొచ్చి తన చావుకు తనకున్న పాపిష్టి తాగుడు అలవాటుదే బాధ్యత అని సూసైడ్ నోట్ రాసి ఎండ్రిన్ అనే విష పదార్థం గుటగుట తాగేసాడు.

టీవీ సీరియల్ చూట్టానికి పక్కింట్లోకి వెళ్లిన చలపతి భార్య అప్పుడే ఇంట్లోకి రావడం, భర్తచేసిన దుశ్చర్యను చూడడం, 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయడం, అదేదో చలపతి ఇంటి పక్కనే వున్నట్లు వెంటనే రావడం, వారు తీసుకెళ్ళి ఓ కార్పొరేట్ హాస్పటల్‌లో చేర్పించడం, కొత్త పేషెంట్ వచ్చినందుకు హాస్పిటల్‌వారు ఆనందించడం... ఇదంతా దాదాపు పావుగంటలో జరిగి పోయింది.



ఇక కార్పొరేట్ హాస్పిటల్‌వారు నైతిక విలువల్ని పక్కన పెట్టేసి అవసరం ఉన్నా లేక పోయినా ఆ టెస్టులు, ఈ టెస్టులు ఎడాపెడా చేసేసారు. ఒకవేళ పేషెంట్ చనిపోతే తమ బిల్లు రాబట్టుకోవడం కష్టం అనుకున్నారేమో మొత్తానికి చలపతి యముడి దగ్గరకు వెళ్లనివ్వ కుండా అన్ని జాగ్రత్తలూ తీసుకున్నారు.

ఆ రోజు న్యూస్ ఛానెల్ వాళ్ళకు టిఆర్‌పి రేటింగ్‌కు పనికొచ్చే ఏ న్యూస్ లేకపోవడంతో చలపతి ఆత్మహత్య ప్రయత్నాన్ని రోజంతా టెలికాస్ట్ చేసి ఊదరగొట్టేసారు. దాంతో చల పతి భార్య ఎవర్ని అడిగినా అందరూ అప్పులు ఇచ్చారు. చలపతి బాల్చీ తన్నేస్తే ఇదివరకే తాము ఇచ్చిన అప్పులు అనంత వాయువుల్లో కల్సి పోతాయేమోనని పాత బాకీదారులు మరి కొంత అప్పు ఇచ్చి తమ ఉదారతను చాటు కున్నారు. ఇందుమూలంగా చలపతి ట్రీట్ మెంట్‌కు కావాల్సిన డబ్బులు సునాయాసంగా సమకూరాయి.

"వెధవ డబ్బుదేముంది? నా భర్త బతికాడు. అదే లక్ష మిలియన్ల డాలర్లు" అనుకుని కార్పొ రేట్ హాస్పిటల్‌వారి బిల్లు కూడా బేరం చేయ కుండా అంతా కట్టేసి యమధర్మరాజు నుండి తన పతిని తిరిగి తెచ్చుకున్న మహా సాధ్వి సతీ సావిత్రిలాగా చలపతి భార్య తన భర్తను కార్పొరేట్ హాస్పిటల్ నుండి ప్రాణాలతో ఇంటికి తెచ్చుకుంది.

చలపతి... ఆత్మహత్యకు పాల్పడడానికి కారణం తాను చేసిన లక్ష రూపాయల అప్పు. కానీ తాను చేసిన ఆత్మహత్యా ప్రయత్నం నుండి కాపాడినందుకు కార్పొరేట్ హాస్పిటల్ వారికి బిల్లు పే చేసేందుకు చేసిన కొత్త అప్పు అక్షరాలా లక్షన్నర.

అంటే చలపతి తీర్చాల్సిన అప్పు కొత్త పాత కలిపి రెండు లక్షల యాభైవేలు.

చలపతి పరిస్థితి చూస్తు కొండ నాలుక్కి మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్న సామెత అయింది. కొత్త అప్పు సంగతి తెలిస్తే మళ్ళీ కథ మొదటికి వస్తుందని పాపం ఆ ఇల్లాలు నిజాన్ని దాచిపెట్టి భర్తను దక్కించుకుంది.

చలపతి లాంటి అప్పుల అప్పారావుల వల్ల మనకు తెలిసే నీతి ఏమిటంటే... అప్పులు తిప్పలు పెట్టి అప్పును పెంచును.




**గాంధీ...**
**మాకు ఆయనో తీపి బూంధీ!**

గాంధీగారితో నా పరిచయం... చాలా ఏళ్ల నాటిది. అయితే ఇప్పటికి పాతబడిపోలేదు. ఇప్పటికీ అది ఫ్రెష్‌గానే ఉంది. హైదరాబాద్‌లో ఉంటే రోజుకొక్కసారైనా కలవకుండా ఉండను. మా ఊళ్లో ఉంటే ఫోన్ చేసుకోకుండా ఉండము. 'మీ ఇద్దరి మధ్య అంతసేపు మాట్లాడుకునేందుకు ఏం ఉంటాయి?' చాలా మంది నా స్నేహితులకు ఇదే డౌటు. కార్టూన్స్ గురించి మాట్లాడుకుంటారా... సినిమా కథల గురించి చర్చిస్తారా? కరోనా గురించి డిస్కస్ చేస్తారా?... అంటే కాదేది కబుర్లకు అనర్హం అన్నట్లుగా అనంతంగా మా మాటలు సాగిపోతూంటాయి.

అయితే ఆ కబుర్ల మధ్యలో ఆయన వేసే సెటైర్స్, జోక్స్ మాత్రం భలేగా ఉంటాయి. ఆయన మీద కూడా ఆయన జోక్ వేసుకోగల సమర్ధుడు. అప్పు మీద, సినిమాల మీద ఆయన వేసినన్ని కార్టూన్స్ వేరే వారు వెయ్యలేదేమో అనిపిస్తుంది. అలాగే ఆయన మీద మనం జోక్ వేసినా నవ్వుకుంటూ పోగలడు. ఉడుక్కోడు. ఊరికినే అలగడు... ఆత్మ ధైర్యం ఎక్కువ. లేకపోతే ఎక్కడో మారుమూల పల్లె నుంచి వచ్చి సినిమాలు తీయటం ఏమిటి... కార్టూన్స్ గీయటం ఏమిటి! తన కళ కన్నా మంచితనంతో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్నవాడు. మర్యాదస్తుడు. సినిమాలు చేసినప్పుడు గర్వం లేదు... సినిమా కథలు అమ్మినప్పుడు అతిశయం లేదు. ఆయనతో ఉంటే టైమ్ తెలియదు. సరదాకు బ్రాండ్ అంబాసిడర్. తన జీవితానికి తనే లీడర్. ఇప్పటికే ఎంతో ఎత్తుకు ఎదిగిన గాంధీగారు భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ...ఆయన పేరున ప్రత్యేక సంచిక హాస్యానందం వారు అందిస్తున్న ఈ సందర్భంగా అభినందనలు తెలియచేస్తూ...



**–సూర్య ప్రకాష్ జోశ్యుల,జర్నలిస్ట్, సినీ రచయిత**






**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది.

**ప్రస్తుతం...**

**"అది సరే కానీ ఓలే, వచ్చే నెల ఒకరిని కిడ్నాప్ చేసి మూడు రోజులు బంధీగా ఉంచాలి. మళ్ళీ అప్పుడు కలుద్దాం, వెళ్ళు. అన్నట్టు..నీ భార్య ఎడినా, పాత బాయ్‌ఫ్రెండ్ ఆంటోనియోతో తిరుగుతోంది... కాస్త చూసుకో!" అన్నాడు సౌమ్య తండ్రి. ఓలే కళ్ళు తిరిగి కింద పడిపోయాడు.**

**సౌమ్య తండ్రి, ఓలే మొహం పై నీళ్ళు చిలకరించి లేపాడు.**

**"సార్! నా జీవిత చరిత్ర నాకు తప్ప, మొత్తం ప్రపంచానికి తెలిసినట్టుంది... ఇంతకూ..మీరెవరు సార్?"**

**"వెళ్ళి పని చూసుకోవోయ్!" అన్నాడు సౌమ్య తండ్రి.**

**"వచ్చే నెల నేనెవరిని కిడ్నాప్ చెయ్యాలి సార్?"**

**"నన్నే..."**

**ఈసారి ఓలే కిందపడి, కరెంట్ షాక్ తగిలిన కాకి పిల్లలా గిల గిలా గింజుకో సాగాడు.**

**సౌమ్య తండ్రి,మళ్ళీ నీళ్ళు చిలకరించి పైకి లేపాడు.**

ఓలే పైకి లేస్తూ– "మీరు ఇక నాకు ఏ షాకులూ ఇవ్వనంటే నే వెళ్లిపోతాను సార్!" అన్నాడు.

"సరే పో గానీ... వచ్చే నెల నన్ను కిడ్నాప్ చేయడం మాత్రం మర్చిపోవద్దు! మా అమ్మాయి కిడ్నాప్ వ్యవహారం పూర్తైన తర్వాత, ఓ రోజు వచ్చి కనపడు. డీల్ మాట్లాడుకుందాం." కొత్త కష్టమర్ దొరికినందుకు సంతోషించాలో, ఇలాంటి గూడుపుఠాణీ కష్టమర్ దొరికినందుకు ఏడవాలో తెలియక, ఓలే నవ్వి ఏడుస్తో, ఏడ్చి నవ్వుతూ తలూపి, గబగబా అక్కడి నుండి వెళ్లిపోయాడు.

✦ ✦ ✦

ఇందును కిడ్నాప్ చేయడానికి ప్లాన్ చేసిన సుబ్బు, తన గదిలో సినిమా చూస్తుంటే మధ్యలో వైఫై కట్ అయిన ఇంటర్నెట్ బాధితుడిలా అటూ ఇటూ తిరుగుతున్నాడు.

అప్పటికే ఓసే కు ఇరవైసార్లు ఫోన్ చేసాడు.

ఓసే ఫోన్ ఎత్తడం లేదు.

"ఆ ఓసే గాడిని, కుంభీపాక నరకంలో వేసి, వేడి వేడి నూనెలో బజ్జీలా మరిగించాలి. దొంగ వెధవగాడు. డబ్బు తీసుకొని, కిడ్నాప్ మాత్రం చేయలేదు!" అని తిట్టుకోసాగాడు.

ఓసే ఫోన్ చేస్తే, ఓలే ఫోన్ ఎత్తడం లేదని... అందుకే ఓసే తన ఫోన్ ఎత్తడం లేదని సుబ్బుకు తెలియదు. అసలు ఈ కిడ్నాప్ ప్లాన్ చేయమని చెప్పిన మీసాల వీసాచారి ఫోన్ చేసాడు.

అమెరికాకూ వచ్చే వారి కోసం గత ఇరవై ఏళ్ల నుండీ కన్సల్టెనీ నడుపుతూ ఉండడంతో, అతనికి వీసాచారి అని పేరు వచ్చింది. తెలుగు వారందరూ అతడిని అలాగే పిలుస్తారు.

అతని అసలు పేరేంటో ఎవరికీ తెలియదు. చిత్రమేమిటంటే అతనికి మీసాలు ఉండవు. అతని ఇంటి పేరు మీసాల.

బక్క పల్చగా, బట్టతలతో ఉండే వీసాచారి తన కుషన్‌చైర్‌లో కూర్చొని, ఫోన్ లిఫ్ట్ చేసాడు.

"సర్ చారి గారు..." అన్నాడు సుబ్బు.

"ఆ! సుబ్బు గారు... ఏమిటి విశేషాలు?" అన్నాడు చారి.

"ఆc! రెండు ఈగలు హెలికాప్టర్‌లో నుండి అట్లాంటిక్ మహాసముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుందామనుకుంటే, కింద వెళుతున్న షిప్ లో పడి ప్రాణాలు కాపాడుకొని, కరీబియన్ దీవులకు చేరి, జిలేబీలు తింటున్నాయి. అదీ విశేషం..." అన్నాడు సుబ్బు పళ్లు కొరుకుతూ.

"ఏమిటి సుబ్బుగారు! అంత కోపంగా ఉన్నారు. పని అయ్యిందా లేదా?"

"నా బొంద అయ్యింది... నా శ్రాద్ధం అయ్యింది!" అన్నాడు సుబ్బు.

"ఏమయ్యింది?"

"డాంకీ గుడ్డయ్యింది!"

"అబ్బా! విషయం చెప్పండి సుబ్బు గారు. నేను చెప్పిన వాడిని కలిసాను అన్నారే. వాడు కచ్చితంగా పని చేసి పెడతాడే..." అన్నాడు వీసాచారి.

"లేద్సార్! చేయలేదు... బిర్యానీ తెమ్మంటే... పిజ్జా తెచ్చాడు! పిజ్జా తెచ్చావేమిట్రా... అని అడిగితే... బర్గర్ తెచ్చాడు. బిర్యానీ మాత్రం తేలేదు. అర్ధమయ్యిందనుకుంటా చారిగారు?" అన్నాడు సుబ్బు.

"ఆc! అర్ధమయ్యిందిలే... ఏం జరిగిందో నేను కనుక్కుంటాను."

"నేను ఫోన్ చేస్తూనే ఉన్నాను సర్. వాడు లిఫ్ట్ చేయడం లేదు!" అన్నాడు సుబ్బు.

"అలా జరగదే. నేను వెళ్ళి కనుక్కుంటాను." అన్నాడు చారి.

"ఎక్కడ ఉంటాడో తెలిస్తే నాకు చెప్పండి. నేనే వెళ్ళి అడుగుతాను!" అన్నాడు సుబ్బు.

"లేదు! కొన్ని కొన్ని సమయాలలో కొన్ని చోట్ల ఉంటాడు... అవి ఇతరులకు చెప్పకూడదన్నది నియమం. నేను కనుక్కుంటానుగా!" అన్నాడు చారి.

"నా పని అవలేదు... పైగా నాకు నష్టం కూడా వస్తుంది. అందుకే వాడికి ఒక్కడాలర్ కూడా ఇచ్చేది లేదని చెప్పండి!" అన్నాడు.

"సరే! నేను మాట్లాడి చెప్తాను!" అన్నాడు చారి.






## చాలా గొప్ప విషయం

*శ్రీగాంధీ మనోహర్ గారు చాలా క్లుప్తంగా తక్కువ గీతల్లో, రాతల్లో తన శైలిలో వేలాది కార్టూన్లు వేసి తెలుగు పాఠకుల్లో చాలా సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. అప్పు అన్న పదం వినగానే, 'గాంధీ గారి కార్టూన్ లా !' అని వెంటనే పాఠకుడు ఆయన కార్టూన్ జ్ఞప్తికి తెచ్చుకుంటాడు. అంతలా ఆయన పాఠకుల్ని తన కార్టూన్లతో ఆకట్టుకున్నారు. అప్పు అన్న అంశం తరవాత, ఆయన కిష్టమైన ఆయన పనిచేసే రంగం సినిమాలపై కూడా వేలాది కార్టూన్లు వేశారు. సాధారణంగా ఒక కార్టూనిస్ట్ ఒక అంశం పై మహా అయితే వందో,రెండు వందలో కార్టూన్లు వేయగలరు. కానీ గాంధీ గారు అప్పు, సినిమా... ఈ రెండు అంశాలపై వేలాది కార్టూన్లు వేయడం అవీ ఎంతో వైవిధ్యంగా ఎప్పటికీ బోర్ కొట్టని విధంగా, వేయగలగడం చాలా చాలా గొప్ప విషయం. ఇవన్నీ ఒక ఎత్తైతే. పోటీలకు వేసే కార్టూన్లలో ఎంతో గంభీరం, ఉదాత్తమైన సందేశం ఉండేలా వేయగలగడం కూడా గాంధీ గారి ప్రత్యేకత. అటు సినిమా రంగంలో, ఇటు కార్టూన్ రంగంలో తనదైన శైలితో దూసుకుపోతున్న శ్రీ గాంధీ మనోహర్ గారికి ఈ ప్రత్యేక సంచిక ద్వారా నా హృదయ పూర్వక అభినందనలు తెలియచేస్తూ, ఇంకా మంచి పేరుతో, అప్పు, సినిమా అన్న రెండు అంశాలపైనే అత్యధిక కార్టూన్లు వేసిన కార్టూనిస్ట్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించాలని, సాధించగలరని అభిలషిస్తూ....*



***-పి.వి.రామ శర్మ, కార్టూనిస్ట్, విశాఖపట్నం***

"మాట్లాడేదేదో త్వరగా మాట్లాడి తేల్చండి."

"సరే," అని వీసాచారి ఫోన్ పెట్టేసాడు.

✦ ✦ ✦

"కిడ్నాపర్స్ నుండి ఒక్క ఫోన్ కాల్ కూడా రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది!" అంది ఇందు.

"నిన్న రాత్రే కదా కిడ్నాప్ అయ్యింది... టెక్సాస్ రాష్ట్రం ఐతే దాటి పోయి ఉండరు. మొత్తం పోలీస్ పహారా ఉంది, నేను ఫోన్ ఏమైనా చేస్తార అని వెయిట్ చేస్తున్నాను!" అన్నాడు రామం.

అతనికి అసలు భోజనం చేయాలని లేదు. బలవంతంగా డైనింగ్ టేబుల్ దగ్గరకి తీసు కొచ్చింది ఇందు తల్లి.

ఇందు, చందు, రాఘవరావు, రామం నలుగురూ డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చొని తింటుంటే, ఇందు తల్లి అన్నం, గుత్తొంకాయ కూర, అప్పడాలు, కాకర కాయ ఫ్రై, చింత పండు పచ్చడి వడ్డిస్తోంది.

చింతపండు పచ్చడిని చూడగానే, రాఘవ రావు కళ్లు మిలమిలా మెరిసాయి.

'అప్పడాలతో చింతపండు పచ్చడి వేసుకు తింటే ఉంటుందీ... అబ్బ! అబ్బబ్బ... స్వర్గం,' అని మనసులో అనుకుంటూ, అప్పడాలు పరపరా నమలసాగాడు. ఐతే, మరో పక్క రామం ఏమీ తినడం లేదు... రామం బాధ చూసి చందు ఏమీ తినడం లేదు. ఆకలి వేస్తున్నాసరే, వీళ్ల బాధ చూసి, ఇందు కూడ తినకుండా చూస్తోంది. ఐతే, వీళ్లందరి నిశ్శబ్దం మధ్యలో... రాఘవరావు నములుతున్న అప్ప డాల పరపర శబ్దం కాస్తా, ఆయన భార్యకు ఎబ్బెట్టుగా తోచింది. ఓసారి, రాఘవరావు కూడా అందరి వంకా చూసి, కాస్త సిగ్గుపడి.. దాన్ని కవర్ చేసుకుంటూ– "నాకూ టెన్షన్ ఉంది. అప్పడాలు కర కరా నమిలితే, టెన్షన్ తగ్గుతుందని ఆయుర్వేద శాస్త్రి గారు చెప్పినట్లు గుర్తు... హిహిహిహి" అన్నాడు.

ఎవరూ నవ్వలేదు.

"ఆయుర్వేద శాస్త్రి గారు ఇలాంటివి చెప్పరే, పైగా, ఆయన నూనె తక్కువగా వాడమని చెప్తారే.." అన్నాడు చందు.

'వీడొకడు దాపురించాడు నా ప్రాణానికి!' రాఘవరావు మనసులో అనుకున్నాడు.

వాళ్లు తింటే తప్ప, తను తినలేనన్నై రాఘవ రావుకు అర్థం అయ్యింది. ఓ పక్క గుత్తొం కాయ ముక్కలు..'తిను..తిను..తిను..' అని ఊరిస్తున్నాయి. మరో పక్క... కాకరకాయ– 'నన్ను చూసి కూడా ఇంకా పట్టించుకోవడం లేదంటే...నీ జన్మ వృథా!' అని తిడుతున్నట్లుగా అనిపిస్తోంది. చింతపచ్చడి– ' ఓరేయ్! వాళ్లెల ఐపోతే నీకెందుకురా! నువ్వు కానీ...తినరా!' అని అంటోంది.

'ఇప్పుడు వీళ్ళకేదో జ్ఞానోదయం చేస్తే తప్ప, తిండి తినేలా లేరు, ఓ ఉపన్యాసం ఇస్తాను!' అని రాఘవరావు గొంతు సవరించుకున్నాడు.

'వామ్మో..నాన్న ఉపన్యాసం ఇచ్చేట్లున్నాడే..' అని, ఇందు తన తల్లికి సైగ చేసింది.

వెంటనే ఇందు తల్లి– "తినండి బాబూ! ఆమెకు ఏం కాదు. దొరుకుతుంది. పైగా... ఆమెను వెతకాలన్నా... పోలీసులతో మాట్లాడా లన్న.. తిరగాలన్నా కాస్త శక్తి ఉండాలి కదా. తినండి!" అంది.

సరే అని, ఇక రామం, చందు ఏదో మొక్కు బడిగా తినసాగారు.

'హమ్మయ్య! వీళ్ళు నోట్లో ముద్ద పెట్టు కున్నారు... ఇక నా పాని కానివ్వొచ్చు!' అని రాఘవరావు మనసులో అనుకుంటూ, వంకా యను పరపరా హింసించి పీక్కు తింటూ... కాకరకాయను కసాబిసా నములుతూ, చింత పండు పచ్చడిని అన్నంలో కలిపి అప్పడాలతో ఓ పట్టు పట్టాడు.

ఈలోపు వాళ్ళ ఇంటి గేటు తెరుచుకుంటు న్నట్లు శబ్దం వినిపించింది. ఎవరబ్బా అని రాఘవరావు లేచి నిలబడి చూసాడు.

కారు ఆగిన శబ్దం వినిపించింది.

"ఓ తింటున్నారా!" అనుకుంటూ లోపలికి వచ్చాడు సుబ్బు!

"రా! రా... కూర్చో! తిందువుగానీ రా!" అంది ఇందు.

"ఏంటి ఈ మధ్య కనిపించడం మానేసి నావ్?" అన్నాడు రాఘవరావ్.


"బిజీ అంకుల్!" అన్నాడు సుబ్బు. **(సశేషం)**

# అలవోకగా వేసినా... ఆషామాషీ కార్టూన్లు కావవి!



లేపాక్షి

**చి**న్న పిల్లలు గీసిన బొమ్మల్లా ఉంటాయి... ఓస్! ఇంతేనా ఇంతోటి బొమ్మ మేం వెయ్యలేమా? అని అనిపించిందా... ఒక్కసారి ఇమిటేట్ చేసి చూడండి! అంత ఈజీ ఏం కాదు. ఇదంతా గాంధీ కార్టూన్ల గురించే చెప్పేది... కాప్షన్‌కు తగ్గట్టు ఎక్స్‌ప్రెషన్స్ బొమ్మలో బాడీ లాంగ్వేజ్ కుదరకపోతే కార్టూన్ మటాష్... కార్టూన్‌కి బొమ్మ ప్రధానమే కానీ ఎక్స్‌ప్రెషన్ అనేది అత్యంత ప్రధానం... గాంధీ కార్టూన్లకు ఇవే ప్రాణాధారం.



మా నాన్నగారితో నేనూ, గాంధీ.

చిన్నప్పుడు హార్లిక్సులూ బూస్టులూ తాగి పెరగలేదు... కార్టూన్ల బూస్టింగ్ తోనే ఇద్దరి బాల్యం గడిచింది... కార్టూన్లలోని కిక్ మేం ఎంత ఆస్వాదించామో... అబ్బో చెప్పలేనంత ఉంది... ఈ హాస్యానందం అన్నిపేజీలూ నింపేదంతుంది.

నాపక్కనే కార్టూన్ల గురించి ఓనమాలు నేర్చుకున్నా... నా గీత రాలేదు, నా రాత రాలేదు, నా అయిడియాలు రాలేదు! ఎవరిదారి వారిది... ఎవరి స్టయిల్ వాళ్ళది... ఇద్దరి కార్టూన్లలో కలిసిన ఒకే ఒక్క అంశం, ఆశయం కార్టూన్లలో హాస్యమనేది తప్పనిసరిగా ఉండాలనేది... ఇద్దరి కార్టూన్లలో ఇది మినిమం ఉంటుందనేది ప్రచారంలో ఉంది.

1986లో జ్యోతి మంత్లీలో నేను డిజైనర్‌గా పనిచేస్తున్నపుడు గాంధీ మా ఊళ్ళో ఉండేవాడు... జ్యోతి మాసపత్రికలో కార్టూన్ల సెలక్షన్ నాకే అప్పగించారు ఎడిటర్ (లీలావతీ రాఘవయ్య గారి అబ్బాయి) మోహన్ గాంధీగారు. అప్పుడు గాంధీ విరివిగా కార్టూన్లు పంపేవాడు.. "వాడి కార్టూన్లు నేను సెలెక్ట్ చెయ్యను మీరే చెయ్యండి" అని మోహన్‌గాంధీ గారికే అప్పగించాను. కార్టూన్లన్నీ చూసి సెలెక్షన్ లేదూ బొందా లేదు.. (రెండుమూడు మినహా) అన్నీ బాగానే ఉన్నాయి అని వేసేసేవారు... దాంతో తనపేరు మనోహర్ రెడ్డి అయితే గాంధీగా మొదట పెన్‌నేమ్‌గా మార్చుకుని తర్వాత అఫీషియల్‌గా కూడా మార్చేసుకున్నాడు.

అలాగే ఆంధ్రప్రభవీక్లీ, ఆంధ్రభూమి వీక్లీలో కేవలం గాంధీ కార్టూన్లతోనే చాలా ఇష్యూలు వచ్చాయి. ఒక్కోదాంట్లో 20,30 కార్టూన్లు కూడా వచ్చేవి. ఒకే సబ్జెక్టుమీద ఎన్ని కార్టూన్లయినా గీయగలడు.

ముఖ్యంగా అప్పులమీద, సినిమాల మీద గాంధీ వేసినన్ని కార్టూన్ల మీద మరే కార్టూనిస్టూ వేయలేదేమో! ఇంకో ప్రత్యేకతేంటంటే పెన్సిల్ స్కెచ్ లేకుండా డైరెక్టుగా బ్రష్ లేదా స్కెచ్ పెన్‌తో డైరెక్టుగా కార్టూన్లు గీసేయగలడు.

తీసినవి 5,6 సినిమాలే అయినా బాపు, జంధ్యాల, వంశీ, రాఘవేంద్రరావు లాంటి గొప్పగొప్ప వాళ్లతో పనిచేసే గొప్ప అవకాశం దక్కింది గాంధీకి.

హాస్యానందం గాంధీపై ప్రత్యేక సంచిక తీసుకొస్తున్నందుకు అభినందనలు.




## ఒక్క రోజులో 100 లోగోలు చేసారు!

**గాం**ధీగారు నాకు 18 యేళ్ళుగా పరిచయం. మార్కెట్లో గాంధీగారి కార్టూన్ల పుస్తకం చూసి, కొని, ఆయనకు ఫోన్ చేశాను. అదిగో అప్పట్నుంచి మా స్నేహం వర్ధిల్లుతుంది. మేము ఇద్దరం కలసి ఎన్నో షార్ట్‌ఫిలింలు తీసాము. తరువాత నేను మొదలెట్టిన Telugu100.com వెబ్‌సైట్ కోసం ఒక్కరోజులో 100 లోగోలు చేసి పెట్టారు గాంధీగారు.

ఈ వెబ్ సైట్‌లో 'www.cartoonlu.com', 'www.navvulu.com', 'www.vinodam.com' లలో గాంధీగారి కార్టూన్లు, జోక్‌లు మనల్ని విపరీతంగా నవ్విస్తాయి.

ఆయన పనితీరు, కమిట్‌మెంట్ నన్నెప్పటికీ ఆశ్చర్యచకితుణ్ణి చేస్తూనే ఉంటుంది. ఆయన పదికాలాల పాటు ఆయురారోగ్యాలతో మనల్ని నవ్వించే పనిలో సఫలీకృతమవ్వాలని కోరుకుంటూ... హాస్యానందం గాంధీగారి ప్రత్యేక సంచిక రూపొందిస్తున్నందుకు రాముగారికి అభినందనలు.

–సత్య నరేష్, Founder

తెలుగు100.కామ్
.....ఇంటర్నెట్ లో తెలుగు వారి నెట్టిల్లు




# కార్టూన్ పోటీ ఫలితాలు



**శ్రీ**మతి అన్నం భాగ్యవతి (బాచి) స్మారక కార్టూన్ల పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులందరికీ ధన్యవాదాలు. ఈసారి పోటీలో కూడా అత్యధికంగా కార్టూనిస్టులు పాల్గొన్నారు. ఎంతటి విపత్కర పరిస్థితులు ఉన్నా గానీ పోటీలు ఆపకుండా కొనసాగించాలనే నా లక్ష్యానికి కార్టూనిస్టులందరూ సహకరించినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది.

ఈ బహుమతి ప్రదాన సభ, పరిస్థితులు అనుకూలించగానే ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తాం!


ఎప్పట్లాగానే ఈసారి కూడా విజేతల కార్టూన్లతోపాటు పాల్గొన్న ప్రతి కార్టూనిస్టు ఒక కార్టూన్‌తో సావనీర్ వెలువరిస్తున్నాము. దానిని కూడా మిత్రులకు త్వరలో అందజేయగలను.

ఈ పోటీ నిర్వహణలో ఇతోధికంగా ఎప్పటిలాగానే సహకరించే మన మిత్రులు హాస్యానందం రాముగారికి ప్రత్యేక నమస్కారములు. అలాగే తోటి పోటీ నిర్వాహకులు శ్రీఎస్.వి. రమణగారికి, నా ప్రత్యేక ధన్యవాదాలు.


విజేతలకు మరొక్కసారి అభినందనలు.

**–బాచి, కార్టూనిస్టు.**

**మొదటి బహుమతి రూ.5000/-లు పొందిన కార్టూన్**




**రెండవ బహుమతి రూ.3000/-లు పొందిన కార్టూన్**






**మూడవ బహుమతి రూ.2000/-లు పొందిన కార్టూన్**





## జ్యూరీ బహుమతులు పొందిన కార్టూన్లు - ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి



**హా**స్యానందం సౌజన్యంతో నిర్వహించిన- బాచి పురస్కారం, సోమయాజుల శివరామయ్య,హైమవతి స్మారక పురస్కారం, కార్టూన్ పోటీలు... ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీబాచిగారు సమన్వయించారు. వారికి ధన్యవాదాలు.

పోటీలకు చాలామంచి కార్టూన్లు వచ్చాయి. కార్టూనిస్టులందరికీ అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు.

కార్టూనిస్టులను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్న పోటీ నిర్వాహకులకు నా హృదయ పూర్వక అభినందనలు. **-ఎడిటర్**

**గమనిక:**

**బాచి అవార్డు విజేతలకు, శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్లపోటీ విజేతలకు బహుమతి ప్రదాన సభ** - ఎప్పుడు నిర్వహించేది హాస్యానందం పత్రికలోనే తెలియజేస్తాం!
ఇప్పుడు పరిస్థితులు ఇంకా అనుకూలంగా లేని కారణంగా సభ నిర్వహణ వాయిదా వేయడం జరిగినది.
కార్టూనిస్టు మిత్రులు సభలోనే తీసుకుంటామని ఉత్సాహం చూపిస్తున్నందున...
వీలైనంత తొందర్లోనే సభ వివరాలు తెలియజేస్తాం!




# కార్టూన్ పోటీ ఫలితాలు



శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్ల పోటీ-2021లో పాల్గొన్న కార్టూనిస్టు మిత్రులకు నా ధన్యవాదములు విజేతలకు నా అభినందనలు.

ఈసారి పోటీలో 70ఎంట్రీలు, 148 కార్టూన్లతో మన కార్టూనిస్టులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సంవత్సరం రెండవ తరగతి చదువుతున్న బేబీ హమ్సిక వేసిన కార్టూన్ మా జ్యూరీ మెంబర్లకు ఆశ్చర్యచకితుల్ని చేసింది. ఆ చిరంజీవికి స్పెషల్ అవార్డు ఇవ్వటం జరిగింది. ఇలా తగిన రీతిలో ప్రోత్సహిస్తే రాబోవు రోజుల్లో మంచి కార్టూనిస్టులుగా ఎదుగుతారని మా నమ్మకం.


ఈ సంవత్సరం **శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక అవార్డు, శ్రీరామ్‌శేషుగారికి** ఇవ్వడానికి నిర్ణయించాము. ఆయనకు నా అభినందనలు.

ఈసారి సభ నిర్వహణ ఎప్పుడనేది హాస్యానందం పత్రిక లోనే ప్రచురిస్తాం. విజేతలందరికీ వ్యక్తిగతంగా తెలియజేస్తాం!


ఈ పోటీలు నిర్వహణ భారం తన భుజస్కందాలపై వేసు కుని విజేతలను నిర్ణయించడానికి తోడ్పడిన మిత్రులు శ్రీబాచి గారికి, అలాగే హాస్యానందం రాముగారికి, మనఃపూర్వక ధన్యవాదాలు. విజేతలకు అభినందనలు.

**-ఎస్.వి.రమణ.రిటైర్డ్ ఇంజనీర్, హైదరాబాద్**


**మొదటి బహుమతి రూ.2,500/-లు పొందిన కార్టూన్**





**రెండవ బహుమతి రూ.1,500/-లు పొందిన కార్టూన్**






**మూడవ బహుమతి రూ.1000/-లు పొందిన కార్టూన్**





## జ్యూరీ బహుమతులు పొందిన కార్టూన్లు- ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి




## స్పెషల్ జ్యూరీ బహుమతి పొందిన కార్టూను




**శ్రీసోమయాజుల శివరామయ్య,**
**హైమవతి స్మారక అవార్డు-2021 గ్రహీత**
**ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీరామ్‌శేషు గారు.**



## హాస్యానందం పత్రికను బహుమతిగా మీ కిష్టమైనవారికి పంపండి.

ప్రతినెలా ఆరోగ్యకరమైన హాస్యంతో, ఇంటిల్లిపాదినీ అలరిస్తున్న ఏకైక హాస్య పత్రిక హాస్యానందం తెలుగు మాసపత్రిక.

**రెండేళ్ళచందా- రూ 500/- ✦ జీవితచందా- రూ 5000/-**

మీరు మీ మిత్రులకు / బంధువులకు పత్రిక రెగ్యులర్‌గా పంపించమని **గిఫ్ట్ సబ్‌స్క్రిప్షన్** (బహుమతిచందా)చెల్లిస్తే... మేము ప్రతినెలా మీరిచ్చిన మీ మిత్రుడు/బంధువు చిరునామాకు పోస్టులో పత్రికని పంపిస్తాము. ఆ పత్రిక కవరుపై "Gift from ....." అని మీ పేరు వేస్తాము. కాబట్టి నేడే మీరు గిఫ్ట్ చందాను (రెండేళ్ళుగానీ/జీవితచందాగానీ) చెల్లించండి.

మీ చందాని గూగుల్‌పే / ఫోన్ పే ద్వారా గాని పంపించగలరు.
చిరునామా వాట్సాప్ నెంబర్‌కు పంపగలరు.
మీరు పంపవలసిన నంబరు- **9 8 4 9 6 3 0 6 3 7**

**జీవిత చందా- రూ.5000/-**

**జీవిత చందాదారులకు ఆఫర్లు:**

✦ వీరికి పత్రిక ప్రతినెలా రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.

✦ సంవత్సరంలో ఒక నెల వీరి కోరిక మేరకు 'శుభాకాంక్షలు' ప్రకటన ప్రచురిస్తాం!


**మరిన్ని వివరాలకు 9849630637 నెంబరకు సంప్రదించండి!**





Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P


# కలర్ కామెడీ

గాంధీ


మీ దొంగలంతా కలిసి వాట్సప్ గ్రూప్ పెట్టుకున్నారు. ఓ.కే! కానీ, ఇందులో కొంతమంది పొలిటీషియన్లని కూడా యాడ్ చేశారు. ఎందుకు?
సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్
గాంధీ


కామెడీ సీన్లు చెప్పేటప్పుడు మీరు బాగా నవ్వుతూ చెప్పండి.. లేకపోతే అవి కామెడీ సీన్లు అని ఎలా తెలుస్తుంది!
సినిమా ఆఫీస్
సినీ రైటర్
గాంధీ


మా సారు మీరు చెప్పిన కథ నిద్రపోకుండా పూర్తిగా విన్నాడంటే ఆయనకు బాగా నచ్చినట్టే!
సినిమా ఆఫీస్
గాంధీ


నాకు ఎప్పుడైనా బోర్ కొడ్తే మీ సినిమాల్లోని సెంటిమెంట్ సీన్లు చూసి ఎంజాయ్ చేస్తుంటాను!
సినిమా ఆఫీస్
గాంధీ


మీ సినిమా గురించి రివ్యూ రాద్దామనుకున్నా. కానీ, నేను చూసినట్టు అందరికీ తెలిసిపోతుందని మానేశాను!
సినిమా ఆఫీస్

Hasyanandam August 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC

DAIVAM TV.COM
...TOWARDS GOD

www.DaivamTv.com
contact@daivamtv.com
Mobile : 90809 87413